సంపుటి : 18 | సంచిక : 13 | Vol : 18 | Issue : 13

RNI NO: TEL/TEL/2009/28544

తెలంగాణ & ఆంధ్రప్రదేశ్

# పీపుల్స్ డైరీ

సమగ్ర వార్తా దినపత్రిక

విలువలతో కూడిన నిఖార్సయిన జర్నలిజం

Editor : KONDAPARTHI KIRAN
CELL : 9493019044

కరీంనగర్, మంగళవారం 3 మార్చి 2026
Karimnagar, Tuesday 3 March 2026

పేజీలు : 08 | వెల రూ : 4-00

Pages : 08 | Price : 4-00



WANTED

పీపుల్స్‌డైరీ

దినపత్రిక తెలంగాణ & ఏపీలోని వివిధ జిల్లాల్లో పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

సెంటర్లు

◆ హనుమకొండ ◆ కరీంనగర్ ◆ భూపాలపల్లి ◆ పెద్దపల్లి/రామగుండం ◆ జనగామ ◆ మహబూబాబాద్ ◆ హైదరాబాద్ ◆ నిజామాబాద్

Cell : 9493019044
9618509859




# యుద్ధం అక్కడ... ఎఫెక్ట్ ఇక్కడ!

## సామాన్యుడికి తంటాలు తప్పవా...

## పప్పుల నుంచి పెట్రోల్ వరకు పెరుగనున్న ధరలు?

## మరో వారం పాటు యుద్ధం జరిగితే భారత్‌పై పడనున్న ప్రభావం

పీపుల్స్‌డైరీ-వెబ్‌డెస్క్ : ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికాలు దాడి చేయడంతో యుద్ధం మొదలైంది. ఊహించని విధంగా ఇరాన్ ప్రతిదాడులు చేసింది. పశ్చిమాసియా దేశాల్లో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. క్రూడ్ ఆయిల్ ధరలు ఒక్కసారిగా పెరిగాయి. ఎగుమతులు, దిగుమతులపై తీవ్ర ప్రభావం పడుతోంది. యుద్ధం ఇంకో వారం రోజులు కొనసాగితే భారతీయులపై ధరల భారం పడనుంది. పప్పులు, బియ్యం నుంచి పెట్రోల్ వరకు పలు రకాల వస్తువుల ధరలు ఒక్కసారిగా పెరగనున్నాయి. పశ్చిమాసియాలో ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య రాజుకున్న చిచ్చు ఆ రెండు దేశాలకే పరిమితం కాకుండా ఇతర దేశాలపై తీవ్ర ప్రభావం చూపనుంది.

భారత్ వంటి వర్ధమాన ఆర్థిక వ్యవస్థలు గల దేశాలపై ఇరాన్- అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధ ప్రభావం తీవ్రంగా ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా భారతీయుల నిత్యవసర వస్తువుల నుంచి మొదలుకొని అంతర్జాతీయ వాణిజ్యం వరకు ఈ యుద్ధం ప్రతికూల పరిస్థితులను సృష్టిస్తోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ యుద్ధం కారణంగా ఇప్పటికే క్రూడ్ ఆయిల్ ధరలు భారీగా పెరిగాయి. ఎగుమతులు, దిగుమతులకు ఆటంకాలు ఏర్పడ్డాయి. దీంతో రవాణా ఖర్చులు భారత్‌కు భారంగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో భారత మధ్య తరగతి ప్రజల జేబులకు చిల్లు పడటమే కాకుండా మన దేశ ఎగుమతి రంగం కూడా గడ్డు కాలాన్ని ఎదుర్కోబోతోందని నిపుణులు సూచిస్తున్నారు.

(మిగతా 2లో...)

# 27 కొంటెతనం

## అదేరోజు దళపతి విజయ్‌ని వెంటాడుతున్న గండాలు...



- వైరల్‌గా సోషల్ మీడియా పోస్ట్
- యాదృచ్ఛికమా, జాతకం ప్రభావమా..?
- 27వ తేదీనే జరిగిన వరుస ఘటనలు

పీపుల్స్‌డైరీ-వెబ్‌డెస్క్ : రాజకీయాల్లోకి అడుగుపెట్టినప్పటి నుంచి దళపతి విజయ్.. ఏదో ఒక వివాదంలో చిక్కుకుని వార్తల్లో నిలుస్తున్నారు. కరూర్ తొక్కిసలాట, జననాయగన్ సినిమా విడుదల, ఇటీవల ఆయన భార్య విడాకుల పిటిషన్.. ఇలా ఏదో ఒక సమస్య వస్తూనే ఉంది. అయితే గత 6 నెలలుగా సరిగ్గా 27వ తేదీ రోజునే విజయ్‌కి సంబంధించిన ఏదో ఒక వ్యవహారం జరుగుతుండటం గమ నార్హం. దీంతో 27 నంబర్‌కు, విజయ్‌కి మధ్య జరిగేది యాధృచ్ఛికమా లేక ఇంకా ఏదైనా ఉందా అనేది ఇప్పుడు సంచలనంగా మారింది. విజయ్ నుంచి విడాకులు కోరుతూ ఆయన భార్య కోర్టును (మిగతా 2లో...)

# వారి రేషన్ కార్డులు గోవిందా!

- తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం?
- ఆరునెలలు రేషన్ తీసుకోకుంటే అంతేసంగతులు?
- సిద్ధమవుతున్న జాబితా
- పూర్తి విచారణ తర్వాత తొలగించే ఛాన్స్



పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : తెలంగాణలో రేషన్ సరఫరాలో ప్రభుత్వం కీలక మార్పులకు సమాయత్తం అవుతోంది. ప్రతీ నెలా ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యం కొందరు లబ్దిదారులు తీసుకోవటం లేదనే అంశం ప్రభుత్వానికి నివేదికలు అందాయి. దీంతో...అనర్హులను గుర్తించే అంశం పైన ప్రభుత్వం ఫోకస్ చేసింది. ఈ మేరకు పౌర సరఫరాల శాఖ మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పూర్తి లెక్కలు చేపట్టే పని ప్రారంభించింది. రేషన్ లబ్ధిదారుల్లో వరుసగా గత ఆరు నెలలుగా ఎవరెవరు బియ్యం తీసుకోవడం లేదో, ఆ వివరాలను పౌర సరఫరాల శాఖ కమిషనర్ కార్యాలయం నుంచి మండల తహసీల్దార్ ఆఫీస్ లాగిన్‌కు సిబ్బంది పంపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పెద్ద సంఖ్యలో కొత్త కార్డులను మంజూరు చేసింది. వీరిలో చాలామంది సన్న బియ్యం తీసుకోవటం లేదని గుర్తించారు. దీంతో, అసలు కారణాలేమిటో గుర్తించాలని అధికారులను కేంద్ర (మిగతా 2లో...)

# తెలంగాణ ప్రభుత్వం అలర్ట్

- న్యూఢిల్లీ తెలంగాణ భవన్‌లో కంట్రోల్ రూమ్..
- ఏర్పాటుచేసిన సర్కార్
- ఆ దేశాల్లో యుద్ధ నేపథ్యంలో చర్యలు

పీపుల్స్‌డైరీ-న్యూఢిల్లీ: మిడిల్ ఈస్ట్‌లో యుద్ధం, తీవ్ర ఆందోళనకర పరిస్థితులు ఉండటం వల్ల.. తెలంగాణ పౌరుల కోసం న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో 24ఐ7 కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసింది తెలంగాణ ప్రభుత్వం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో మధ్యప్రాచ్య ప్రాంతంలోని కొన్ని దేశాల్లో ఏర్పడుతున్న పరిస్థితులను తెలంగాణ ప్రభుత్వం సమగ్రంగా పర్యవేక్షిస్తోంది. న్యూ ఢిల్లీలోని తెలంగాణ భవన్ సీనియర్ అధికారులు.. భారత విదేశాంగ మంత్రిత్వ శాఖతో పాటూ.. సంబంధిత భారత రాయబార కార్యాలయాలతో ఇప్పటికే నిరంతరం సంప్రదింపులు జరుపుతూ పరిస్థితులను అంచనా వేస్తున్నారు.

ఆయా దేశాల్లో నివసిస్తున్న, చిక్కుకున్న తెలంగాణ పౌరులు, వారి కుటుంబ సభ్యుల నుంచి వస్తున్న విచారణలను దృష్టిలో ఉంచుకుని, తెలంగాణ ప్రభుత్వం.. న్యూ ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో 24 గంటల పాటు పనిచేసే కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు (మిగతా 2లో...)

# గణపురంలో పారిశుధ్య సంక్షోభం

- సైడ్ కాల్వల్లో పేరుకుపోయిన చెత్తచెదారం
- దోమల పెంపక కేంద్రాలుగా మారిన గణపురం!
- గ్యాస్ గోదాం దారిలో దుర్వాసనల దాడి!
- ఎన్నికల హామీలు గాలికొదిలేశారుగా...
- కాలనీవాసుల ఆరోగ్యంపై ఇంత నిర్లక్ష్యమా?
- వెంటాడుతున్న డెంగ్యూ, మలేరియా భయం



3లో

## అరటి... లాభాల్లో మేటి

# అరటితో రైతుల అదృష్ట యాత్ర

2వ పేజీలో..

### సంప్రదాయ పంటలకు స్వస్తి...

- లాభాలు వస్తుండడంతో రైతుల్లో ఆనందం
- పత్తి, మిర్చికి గుడ్‌బై... అరటితో గుడ్ టైమ్
- వైరా నియోజకవర్గంలో అరటి విప్లవం...
- ఎకరాకు రూ లక్ష నుంచి రూ.2 లక్షల ఆదాయం.
- సేంద్రియ సాగు ద్వారా మరింత దిగుబడి.
- నానాటికి రైతుల్లో పెరుగుతున్న ఆసక్తి.

(పీపుల్స్‌డైరీ-ఏన్కూరు)



# యుద్ధం అక్కడ... ఎఫెక్ట్ ఇక్కడ...

(మొదటి పేజీ తరువాయి)

**పప్పులు, బియ్యం వంటి నిత్యవసరాలపై ప్రభావం**

భారతీయ వంటగదిలో కీలకమైన పప్పు ధాన్యాల ధరలకు ఈ యుద్ధం కారమంగా పెరిగే అవకాశాలు ఉన్నాయి. భారత్ ప్రతి సంవత్సరం 5-6 మిలియన్ టన్నుల పప్పు దినుసులు (కంది, మినుము, పెసర)లను మయన్మార్, కెనడా సహా ఆఫ్రికా దేశాల నుంచి దిగుమతి చేసుకుంటోంది. ఇప్పుడు మొదలైన ఇరాన్ యుద్ధం కారణంగా సముద్ర మార్గాల్లో రావాణాకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. రవాణా ఖర్చులు పెరిగాయి. దీంతో దేశీయ మార్కెట్లో సరఫరా తగ్గిపోవడం, పెరిగిన ఖర్చులతో వీటి ధరలు ఒక్కసారిగా పెరిగే అవకాశం ఉంది. దీంతో ఆహార ద్రవ్యోల్బణానికి దారి తీసే ప్రమాదం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

**ఎగుమతులపై ప్రభావం**

భారత్ నుంచి ఎగుమతి అయ్యే బాస్మతి బియ్యం రంగం ఆందోళనలో పడింది. మన బియ్యానికి అతిపెద్ద కొనుగోలుదారుగా ఇరాన్ ఉండడమే ఇందుకు కారణం. యుద్ధ ఉద్రిక్తతలతో షిప్పింగ్, ఇన్సూరెన్స్ ప్రీమియంలు భారీగా పెరుగుతున్నాయి. భారతీయ బియ్యం ఎగుమతిదారుల ఫెడరేషన్ (×=జుఖీ) తమ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. అదనపు నష్టాలను తప్పించుకునేందుకు కొత్త ఆర్డర్లను తాత్కాలికంగా నిలిపివేయాలని లేదా రూల్స్ మార్చుకోవాలని సూచించింది.

**పెట్రోల్ ధరలపై ప్రభావం**

భారత్ తన చమురు అవసరాలలో 80 శాతం వరకు దిగుమతులపైనే ఆధారపడుతోంది. ఇందులోనూ ఎక్కువగా మధ్యప్రాచ్యం నుంచే దిగుమతి చేసుకుంటోంది. ఇరాన్ యుద్ధం తీవ్రమైతే హార్ముజ్ జల సంధి వంటి కీలక మార్గాల నుంచి ముడి చమురు రవాణా కష్టమవుతుంది. దీంతో ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 100 డాలర్ల పైనకి వెళ్తాయి. దీంతో భారత్‌లో పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీంతో దేశీయ రవాణా ఖర్చులు పెరుగుతాయి. ఆ ప్రభావంతో అన్ని వస్తువుల ధరలు పెరిగేందుకు కారణమవుతుంది.

**వస్త్ర, ఐటీ రంగాలపై ప్రభావం**

ఐరోపా, అమెరికాకు వెళ్లే భారతీయ వస్త్ర ఎగుమతులు ఎర్ర సముద్రం మీదిగా వెళ్తాయి. ఇరాన్ యుద్ధంతో నౌకలు కేప్ ఆఫ్ గుడ్ హోప్ మార్గం ద్వారా వెళ్లాల్సి వస్తోంది. దీంతో రవాణా సమయం 15-20 రోజులు పెరుగుతోంది. దీంతో ఖర్చులు పెరిగి గ్లోబల్ మార్కెట్లో భారత వస్త్రాల ధరలు పెరుగుతాయి. అలాగే గల్ఫ్ దేశాల్లో భారత్ తన ఐటీ సేవలు విస్తరిస్తోంది. యుద్ధం కారణంగా అక్కడ కొత్త ప్రాజెక్టులు ఆగిపోయే ప్రమాదం ఉంది. మరోవైపు దుబాయ్ మార్కెట్‌కు భారత్ నుంచి భారీగా ఆభరణాలు ఎగుమతి అవుతాయి. యుద్ధం కారణంగా ఈ రంగంలోని కార్మికుల ఉపాధి దెబ్బతినవచ్చు.

# అరటి... లాభాల్లో మేటి

- అరటితో రైతుల అదృష్ట యాత్ర
- సంప్రదాయ పంటలకు స్వస్తి...
- లాభాలు వస్తుండడంతో రైతుల్లో ఆనందం
- నానాటికి రైతుల్లో పెరుగుతున్న ఆసక్తి.

జె కృష్ణమాచారి (పీపుల్స్‌డైరీ-ఏన్కూరు)



ఏటా పత్తి, మిర్చి, వరి సాగు చేస్తున్న రైతులు చాలామందికి ఆశించిన స్థాయిలో లాభాలు రావడం లేదు. చీడపీడలు.. బెడదకు తోడు వాతావరణం అనుకూలించక ఈ పరిస్థితి ఎదురవుతుంది. ఈ నేపథ్యంలో పలువురు రైతులు సంప్రదాయ పంటలకు స్వస్తి పలికి ఉద్యానవన పంటలపై దృష్టి సారిస్తున్నారు. ఇదే సమయాన రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ విధానాలు అవలంబిస్తుండడంతో అధిక దిగుబడులు.. తద్వారా లాభాలు పొందుతున్నారు. ఈ క్రమంలో వైరా నియోజకవర్గంలోని పలువురు రైతులు ఒకరిని చూసి ఇంకొకరు అరటి సాగుపై ఆసక్తి పెంచుకొని లాభాల బాట పడుతుండటం విశేషం.

**ఒకసారి పంట.. రెండేళ్ల దిగుబడి.**

గతంలో జిల్లాకు సరిహద్దుగా ఉన్న ఆంధ్రప్రదేశ్ లోనే అరటి సాగయ్యేది. అక్కడి నుంచి వ్యాపారులు జిల్లాకు దిగుమతి చేసుకునేవారు. కానీ ఇప్పుడు వైరా నియోజకవర్గంలోని కారేపల్లి, ఏన్కూరు, జూలూరుపాడు, వైరా, కొనిజర్ల మండలాల్లో సుమారు 112 ఎకరాల మేరకు అరటి సాగవుతోంది. ఏన్కూరు మండలం రేపల్లె వాడ, ఇమామ్ నగర్, తూతకలింగన్నపేట, కేసు పల్లి గ్రామాల రైతులు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు. ఎకరానికి రెండు లక్షల వరకు పెట్టుబడితో వేయి వరకు అరటి మొక్కలు నాటుతున్నారు. ఇవి కూడా విడుతలవారీగా నాటడంతో రెండేళ్ల వరకు దిగుబడి వస్తోంది. అంతా అనుకూలిస్తే ఎకరాకు 15 నుండి 20 టన్నుల దిగుబడి వస్తుండగా, టన్నుకు 15000 నుండి 20వేల ఆదాయం లభిస్తుంది. విడతల వారీగా ప్రతిరోజు రెండు మూడు గెలలు వస్తున్నడంతో స్వయంగా మార్కెట్లో విక్రయిస్తున్నారు. మరికొందరు పొలం పక్కనే డజన్ రూ. 50 విక్రయిస్తూ ఆదాయం పొందుతున్నారు.

**ఉద్యాన పంటల సాగుకు ప్రోత్సాహకాలు.**



ఆకుల వేణు, వైరా డివిజన్ ఉద్యానవన శాఖ అధికారి.

రైతులు ఒకే పంట కాకుండా మారుస్తూనే ఉద్యానవన పంటలపై దృష్టి సారించాలి ఈ పంటల సాగుకు ముందుకొచ్చే వారికి ప్రభుత్వం డ్రిప్ ఇరిగేషన్, మల్చింగ్ పై సబ్సిడీ ఇస్తుంది. అరటి సాగుతో నికర ఆదాయం ఉంటుంది. సేంద్రీయ సాగు విధానం అవలంభిస్తే అరటిపండు త్వరగా పాడవదు. ప్రజల ఆరోగ్యానికి మేలు చేసినట్లు అవుతుంది.

# 27 కొంటెతనం!

(మొదటి పేజీ తరువాయి)

ఆశ్రయించడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. గతేడాది సెప్టెంబర్ 27వ తేదీన జరిగిన కరూర్ తొక్కిసలాట ఘటన.. తర్వాత వరుసగా గత 6 నెలలుగా ఏదో ఒక సంఘటన 27వ తేదీన జరుగుతూనే ఉంది. ఈ నేపథ్యంలోనే ఈ 27 సంఖ్యకు, విజయ్‌కి మధ్య ఏదో లింక్ ఉందంటూ సోషల్ మీడియాలో నెటిజన్లు పోస్ట్ చేస్తున్నారు.

**సెప్టెంబర్ 27 - కరూర్ తొక్కిసలాట ఘటన**
**అక్టోబర్ 27 - కరూర్ తొక్కిసలాట బాధితులను చెన్నైలో విజయ్ కలిసిన రోజు**
**నవంబర్ 27 - టీవీకేలో చేరిన సెంగొట్టయ్యన్**
**డిసెంబర్ 27 - జననాయగన్ ఆడియో లాంచ్**
**జనవరి 27 - మళ్లీ విచారణకు జననాయగన్ కేసు**
**ఫిబ్రవరి 27 - విజయ్‌తో విడాకుల కోసం కోర్టుకెక్కిన ఆయన భార్య సంగీత**

**ఆసక్తికరంగా విజయ్-సంగీత పెళ్లి జరిగి 27 ఏళ్లు కావడం గమనార్హం.**

1999లో విజయ్-సంగీత పెళ్లి చేసుకున్నారు. ఈ జంటకు జాసన్ సంజయ్, దివ్య సాష అనే ఇద్దరు పిల్లలు ఉన్నారు. 2023లో విజయ్-సంగీత మధ్య విభేదాలు వచ్చాయి. ఈ క్రమంలోనే విజయ్, సంగీత ఇద్దరూ వేర్వేరుగా ఉంటున్నారని గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే విజయ్, సంగీత విడాకులు తీసుకోనున్నట్లు ప్రచారం కూడా జరిగింది. ఈ నేపథ్యంలోనే వారిద్దరికీ పెళ్లి అయిన 27 ఏళ్ల తర్వాత.. ఇటీవలె సంగీత విడాకులు కావాలంటూ చెంగల్‌పట్టు జిల్లా కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ ఘటనలు అన్నీ 27వ తేదీనే జరుగుతుండటం యాదృచ్ఛికమా లేక దీని వెనుక ఏదైనా అనుబంధం ఉందా అనే ప్రశ్నలు ఇప్పుడు సోషల్ మీడియాలో నెటిజన్లు పోస్టులు పెడుతున్నారు.

# తెలంగాణ ప్రభుత్వం అలర్ట్

(మొదటి పేజీ తరువాయి)

చేసింది. అవసరమైన సమన్వయం, సహాయం అందించేందుకు ఈ కంట్రోల్ రూమ్ పనిచేస్తుంది.

ప్రస్తుతం గల్ఫ్ ప్రాంతాల్లో ఉన్న తెలంగాణ పౌరులు లేదా తెలంగాణలో ఉన్న.. వారి కుటుంబ సభ్యులు ఏవైనా ఇబ్బందులూ, ప్రయాణ అంతరాయాలు లేదా అత్యవసర పరిస్థితులు ఎదురైతే ఈ కంట్రోల్ రూమ్‌ను సంప్రదించవచ్చు. ఇది న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్ నుంచి పనిచేస్తుంది.

24ఐ7 కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్లు:

వందన బరువా (పీఎస్ టు రెసిడెంట్ కమిషనర్ ఞ లైజన్ హెడ్) - ం91 9871999044

సీ హెచ్ చక్రవర్తి (పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్) - ం91 9958322143

జావేద్ హుస్సేన్ (లైజన్ ఆఫీసర్) - 9910014749

రక్షిత్ నాయక్ (లైజన్ ఆఫీసర్) - ం91 9643723157

మిడిల్ ఈస్ట్ ప్రాంత పరిస్థితులను తెలంగాణ ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తూ, కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన సహాయాన్ని అందించేందుకు సిద్ధంగా ఉంది. అందువల్ల గల్ఫ్ ప్రాంతంలోని తెలంగాణ వారూ.. తెలుగు వారూ.. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చు. తల్లిదండ్రులు కూడా ఆందోళన చెందకుండా.. ఎప్పటికప్పుడు కంట్రోల్ రూమ్ అధికారులతో టచ్‌లో ఉంటూ.. పరిస్థితులు తెలుసుకుంటూ.. తగిన సహాయం పొందవచ్చు.

# గర్భిణీలకు సీమంతాలు

- 6 నెలలు నిండిన పిల్లల కు అన్నప్రాసన
- ఆరోగ్యలక్ష్మి కమిటీ మెంబర్ ఎన్నిక

మొగుళ్ళపల్లి: మార్చి 02 (పీపుల్స్ డైరీ) : మొగుళ్ల పెల్లి మండలంలో రంగాపురం గ్రామంలోని ఐదు అంగన్వాడి సెంటర్లలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రజిత ఆధ్వర్యంలో సర్పంచ్ ఏసు మమత ఉప సర్పంచ్ అచ్చ శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా ఆరోగ్యలక్ష్మి కమిటీ మెంబర్ని ఎన్నుకొని మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఆరోగ్యలక్ష్మి యొక్క ముఖ్య ఉద్దేశం అంగన్వాడి కేంద్రాలలో జరిగే సేవలు గురించి చర్చించుకోవడం. ఆహారపదార్థాల పంపిణీ తల్లిపాల ప్రాముఖ్యత. ఏ ఏ ఆహార పదార్థాలలో ఏమేమి విటమిన్లు, ఏయే పోషక పదార్థాలు ఉంటాయని, ముఖ్యంగా గర్భిణీ బాలింతలు అంగన్వాడీలో ఇచ్చే భోజనం పాలు గుడ్లు తప్పనిసరిగా సెంటర్ కు వచ్చి దీని వెళ్లాలని దాని వలన కడుపులో పిల్లలకు పూర్తి పోషకాహారం అందుతుందని తెలిపారు. పిల్లల పెరుగుదల పర్యవేక్షణ గురించి ఆరోగ్య సేవలు ఇమ్యునైజేషన్ పూర్వ ప్రాథమిక విద్య. ఆరు నెలలు నిండిన పిల్లలకు తల్లిపాలతో పాటు అనుబంధ పోషకాహారం ఎలా ఇవ్వాలి అనేవి ముఖ్య ఉద్దేశాలు. అలాగే సోమవారం గర్భిణీలకు శ్రీమంతాలు, 6 నెలలు నిండిన పిల్లల కు అన్నప్రాసన జరిపించడం జరిగింది. ఈ సమావేశానికి డాక్టర్ వాణి, ఏ.ఎన్.ఎం గ్రామ కార్యదర్శి ఆశ, వి.వో సభ్యులు, అంగన్వాడి టీచర్లు ఎస్ కృష్ణవేణి, ఎం ధనలక్ష్మి ఆర్ శ్రీవాణి ఏ అశ్విని, కే రాధ, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు, గ్రామ పెద్దలు హాజరైనారు.





# వారి రేషన్ కార్డులు గోవిందా!

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం ఆదేశించింది. క్షేత్ర స్థాయి నివేదికల మేరకు నిర్ణయం కొన్ని ప్రాంతాల్లో ప్రభుత్వం ఇస్తున్న రేషన్ బియ్యం తీసుకొని వాటిని 10 నుంచి 20 రూపాయాల వకు అమ్ముకుంటున్న అంశం పైన క్షేత్ర స్థాయి నుంచి అధికారులు సమాచారం అందించారు. దీని కారణంగా ప్రభుత్వం అందిస్తున్న బియ్యం పక్క దారి పడుతోంది. ప్రభుత్వం అందిస్తున్న బియ్యం పోషకాలతో ఉన్నా.. మార్కెట్‌లో దొరికే సాధారణ బియ్యం వైపే మొగ్గు చూపుతున్నట్లు గుర్తించారు. దీంతో.. ప్రభుత్వం ఆరు నెలల పాటు బియ్యం తీసుకోని వారి జాబితాలను సిద్ధం చేయాలని పౌర సరఫరాల శాఖ కు సూచించింది. ఈ మేరకు క్షేత్ర స్థాయి నుంచి అధికారులు నివేదికలను సిద్ధం చేస్తున్నారు. దీని ద్వారా ఆరు నెలలు రేషన్ తీసుకోని వారి కార్డులను రద్దు చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. దీని పైన పూర్తి నివేదికలు అందిన తరువాత ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తోంది.



# ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నిలవాలి : రాహుల్ గాంధీ

**వికారాబాద్‌లో ముగిసిన ఏపీ, తెలంగాణ డీసీసీ అధ్యక్షుల శిక్షణ శిబిరం**

**రాహుల్ గాంధీని కలిసిన వరంగల్ డీసీసీ అధ్యక్షుడు మొహమ్మద్ అయూబ్**



వరంగల్, మార్చి 02 (పీపుల్స్‌డైరీ) : తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుల పది రోజుల శిక్షణ శిబిరం సోమవారంతో ముగిసింది. వికారాబాద్‌లోని హరిత వ్యాలీ రిసార్ట్స్‌లో ఫిబ్రవరి 21 నుండి మార్చి 2 వరకు జరిగిన ఈ శిబిర ముగింపు కార్యక్రమానికి ఏఐసీసీ అగ్రనేత, పార్లమెంట్ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ అయూబ్ తన కుటుంబ సభ్యులతో కలిసి రాహుల్ గాంధీని మర్యాదపూర్వకంగా కలిశారు. రాహుల్ గాంధీ వారితో ప్రత్యేకంగా ముచ్చటించి, పార్టీ బలోపేతానికి చేస్తున్న కృషిని అడిగి తెలుసుకున్నారు.

**శిక్షణ శిబిరంలో రాహుల్ గాంధీ సందేశం**

డీసీసీ అధ్యక్షులను ఉద్దేశించి రాహుల్ గాంధీ మాట్లాడుతూ పలు కీలక సూచనలు చేశారు. "డీసీసీ అధ్యక్ష పదవి అనేది కేవలం అధికారం కాదు, అదొక గొప్ప బాధ్యత. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య మీరు వారధిలా ఉండాలి. నిరంతరం ప్రజల పక్షాన నిలబడి, వారి సమస్యల పరిష్కారంలో ముందుండాలి," అని ఆయన దిశానిర్దేశం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు అండగా నిలవాలన్నారు. రాజ్యాంగ విలువులకు భంగం కలిగించే శక్తులను ఎప్పటికప్పుడు ఖండించాలన్నారు. అహింస, ప్రేమతో కూడిన గాంధేయ మార్గంలో నడుస్తూ ప్రజల మనసు గెలవాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం రక్తం చిందించే ప్రతి కార్యకర్తకు అధ్యక్షులు అండగా ఉండాలి. వారితో ప్రేమగా మెలుగుతూ సమన్వయం చేసుకోవాలని, మహిళల అభివృద్ధికి పాటుపడుతూ, వారికి పార్టీలోనూ, సమాజంలోనూ తగిన ప్రాధాన్యత కల్పించాలన్నారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏపీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్. షర్మిల పాల్గొన్నారు. అలాగే ఏఐసీసీ ఇన్చార్జిలు మీనాక్షి నటరాజన్, మాణిక్యం ఠాగూర్, ఏఐసీసీ కార్యదర్శులు విశ్వనాథన్, సచిన్ సావంత్, పలక్ వర్మతో పాటు రెండు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీరామ ట్రాలీ యూనియన్ రంగశాయిపేట కమిటీ ఎన్నిక

- అధ్యక్షునిగా మచ్చ కుమారస్వామి ఏకగ్రీవ ఎన్నిక
- ప్రధాన కార్యదర్శి ఎలుగాల మహేందర్



వరంగల్ మార్చి 2 (పీపుల్స్‌డైరీ) : వరంగల్ నగరంలోని రంగసాయిపేట గవిచర్ల క్రాస్ జంక్షన్లో శ్రీరామ్ ఆటో ట్రాలీ యూనియన్ సమావేశం నిర్వహించడం జరిగినది . ఈ సమావేశంలో ఏకగ్రీవంగా కమిటీని ఎన్నుకోవడం జరిగినది. గౌరవ అధ్యక్షులు గూడూరు తిరుపతి రెడ్డి అధ్యక్షునిగా, మచ్చ కుమారస్వామి ఉపాధ్యక్షులు, మోదం చందర్ కార్యదర్శి ఎలుగాల మహేందర్, సహాయ కార్యదర్శి: ఇమ్మడిశెట్టి కిషన్, కోశాధికారి గుండె కారీ జైపాల్ సహాయ కోశాధికారి మార్గం గోపి ప్రచార కార్యదర్శి మహమ్మద్ అక్బర్ పస్తం రాజేందర్ తదితరులు కార్యవర్గ సభ్యులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మచ్చ కుమారస్వామి మాట్లాడుతూ నన్ను అధ్యక్షుడిగా చేసినందుకు యూనియన్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. నాపై నమ్మకంతో ఈ పదవిని అందించినందుకు యూనియన్ అభివృద్ధి కొరకు కృషి చేస్తానని తెలిపారు.

# మామునూర్ 4వ బెటాలియన్‌లో ఘనంగా శ్రీపాద రావు జయంతి



**పీపుల్స్ డైరీ - వరంగల్ :** మామునూర్ 4వ బెటాలియన్ లో శ్రీపాద రావు జయంతిని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా కమాండెంట్ డి.శివప్రసాద్ రెడ్డి హాజరై దుద్దిళ్ళ శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసారు. ఈ కార్యక్రమం ను ఉద్యేశించి కమాండెంట్ డి.శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... శ్రీపాద రావు 1935వ సంవత్సరం మార్చ్ 2వ తేదీన కరీంనగర్ జిల్లా మంథని గ్రామంలో జన్మించారని, శ్రీపాదరావు తొమ్మిదవ శాసనసభ స్పీకర్ గా 1991వ సంవత్సరం ఆగష్టు 19వ తేదీన ఏకగ్రీవంగా ఎన్నికైనారు.అదిలాబాద్ జిల్లా ఖానాపూర్ పంచాయతీ సమితి ఎక్స్టెన్షన్ ఆఫీసర్ గా పని చేస్తూ ఉద్యోగానికి రాజీనామా చేసి రాజకీయాలలో చేరారు. శ్రీపాదరావు గారిని 1999వ సంవత్సరం ఏప్రిల్ 13వ తేదీన నక్సలైట్లు కాల్చి చంపారు. వీరు చేసిన సేవలకు గుర్తింపుగా గౌరవభావంతో కరీంనగర్ జిల్లాలోని ఎల్లంపల్లి ఎత్తిపోతల పథకానికి వీరి పేరు పెట్టడం జరిగిందని తెలిపారు. వీరు శాసనసభ స్పీకర్ గా మృదుస్వభావంతో వ్యవహరించి అందరి మన్ననలను పొందారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలకే సార్వభౌమాధికారం ఉంటుందని, ప్రజలు ఆ అధికారాన్ని చట్టసభ, చట్టసభల సభ్యుల ద్వారా వినియోగించుకుంటారని, ప్రభుత్వ విధానాలు చట్టసభలలో జరిగే చర్చల ద్వారానే రూపొందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో రిజర్వు ఇన్స్పెక్టర్స్ విజయ్,కార్తీక్, పురుషోత్తం రెడ్డి, సర్వర్, వెంకటేశ్వర్లు, రాజకుమార్, క్రిష్ణ బెటాలియన్ అధికారులు, మినిస్ట్రీయల్ స్టాఫ్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆలయ చైర్మన్ కు ఘన సన్మానం



**పీపుల్స్ డైరీ, రేగొండ:** కొడవటంచ ఆలయ చైర్మన్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన నాయినేని సంపత్ రావు ను రాయపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు ఘనంగా శాలువాతో సన్మానించారు. రాయపల్లి గ్రామ మాజీ సర్పంచ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు క్యాతం సదయ్య ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సంపత్ రావుకు శుభాకాంక్షలు తెలిపారు. మరిన్ని ఉన్నత పదవులను అందుకోవాలని క్యాతం సదయ్య కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బూర్గుల వెంకటేష్,వార్డు మెంబర్లు దాట్ల సాంబయ్య దండవేణి రమేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గుర్రం జగన్, మాజీ సర్పంచ్ ఇప్పకాయల సాంబయ్య, కోడగాని శ్రీనివాసరావు, తూముల రాజయ్య, ఆవుల రాజయ్య,పల్నాటి రమేష్, మేకల నరేందర్,తాడేం రవివర్మ,కనకం శీను, క్యాతం వినయ్, తదితరులు పాల్గొన్నారు..

# ప్రతి నెలలో ఒక రోజు ప్రజా ప్రతినిధులతో "స్వచ్ఛ వంగర" ప్రోగ్రాం

## వంగర గ్రామ సర్పంచ్ గజ్జల సృజన రమేష్

**భీమదేవరపల్లి మార్చి2(పీపుల్స్ డైరీ) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో ప్రతినెల నిర్వహిస్తున్న "స్వచ్ఛ వంగర" కార్యక్రమంలో భాగంగా ఈ ఆదివారం గ్రామంలోని రెండో వార్డులో విస్తృత శుభ్రత కార్యక్రమం చేపట్టబడింది. ఈ కార్యక్రమం వంగర గ్రామ సర్పంచ్ గజ్జల సృజన రమేష్ నాయకత్వంలో జరిగింది. రెండో వార్డులోని రహదారులు,కాలనీలు, కాలువలు,పరిసర ప్రాంతాలలో పేరుకుపోయిన చెత్తను తొలగించి పారిశుద్ధ్య సిబ్బంది సహకారంతో శుభ్రపరిచారు. గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దడం లక్ష్యంగా ప్రతి నెలలో ఒక రోజు ప్రజా ప్రతినిధులు, వార్డు సభ్యులు,



అధికారులు,గ్రామ ప్రజలతో కలిసి ఈ కార్యక్రమాన్ని కొనసాగించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ గజ్జల సృజన రమేష్ మాట్లాడుతూ, "గ్రామ శుభ్రత ఒకరోజు కార్యక్రమం కాదు, ఇది నిరంతర ప్రక్రియ. ప్రతి ఇంటి వద్ద శుభ్రత పాటించడం, చెత్తను క్రమబద్ధంగా పారవేయడం ద్వారా స్వచ్ఛమైన వంగర ను నిర్మించగలం. ప్రజల సహకారం లేకుండా అభివృద్ధి సాధ్యం కాదు" అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఓల్లాల రమేష్,వార్డ్ సభ్యులు మారం సతీష్, మిడిదొడ్డి తిరుపతి,కండె శారద ,రమేష్,కాల్వ అంజలి, రామారావు స్వరూప, పారిశుద్ధ్య కార్మికులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇరాన్ పై అమెరికా- ఇజ్రాయిల్ ఫాసిస్టు యుద్ధాన్ని ఖండించండి

- సి పి ఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ
- సి పి ఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ కారేపల్లి, కామేపల్లి సంయుక్త మండల కార్యదర్శి భూక్య శివ నాయక్

**సింగరేణి, (కారేపల్లి) మార్చ్ 2"(పీపుల్స్ డైరీ") :** మండల కేంద్రంలోని గల హెడ్ కోటర్ నుండి ప్రకటన విడుదల చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కారేపల్లి, కామేపల్లి సబ్ డివిజన్ కార్యదర్శి భూక్య శివ నాయక్ మాట్లాడుతూ గత మూడు రోజులుగా ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ సంయుక్తంగా ఫైటర్ జట్లతో, అనునిక్షేపాలతో కక్ష పూరితంగా ఎడతెరిపి లేకుండా దాడుల వర్షం కురిపిస్తుంది. ఈ కక్ష పూరితమైన దాడులతో ఇరాన్ అధినేతకు మేని లో పావు రక్షణ మంత్రి సైన్యధిపతి, తదితరులు మరణించారు. ఈ దాడులు అతి దుర్మార్గమైన ఫాసిస్టు విద్య దాడులుగా భావిస్తూ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తీవ్రంగా ఖండిస్తుంది. వందల చోట్ల లక్ష్యాలపై ఏకకాలంలో దాడులు జరూపగ హాస్పటల్లో పౌరులు, స్కూల్లో పిల్లలు, వందలాది మంది పౌరులు చనిపోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ దాడుల ఫలితంగా గల్ఫ్ పరిమాణాలకు అమెరికా ఇజ్రాయిల్ బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యముతో ఇరాన్ పై దాడులతో విరుచుకు పడడం అమెరికా ఫాసిజం పరకాష్టాకు చేరింది. ఈ అమెరికా యుద్ధ ఫాసిస్ట్ చర్యలను ఐక్యరాజ్యసమితి, ప్రపంచ న్యాయ స్థానాలు, ప్రపంచ పౌర సమాజం, అమెరికా ఇజ్రాయిల్ ను



బోనులో నిలబెట్టవలసి ఉంటుంది. ఈ యుద్ధ నేపథ్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ, ఇజ్రాయిల్ పర్యటనలోనూ వారి ఆలింగణ ఆమానుష యుద్ధాన్ని ఖండించాల్సి ఉంటుంది, శాంతికి నడుం కట్టవలసిన ఉంటుందని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ భావిస్తుందని ధ్వజం ఎత్తారు.

# గణపురంలో పారిశుధ్య సంక్షోభం-పేరుకుపోయిన చెత్తచెదారం

- దోమల పెంపక కేంద్రాలుగా మారిన గణపురం!
- గ్యాస్ గోదాం దారిలో దుర్వాసనల దాడి!
- ఎన్నికల హామీలు గాలికొదిలేశారుగా...
- కాలనీవాసుల ఆరోగ్యంపై ఇంత నిర్లక్ష్యమా?
- వెంటాడుతున్న డెంగ్యూ, మలేరియా భయం

**పీపుల్స్‌డైరీ-గణపురం :** గణపురం మండలం కేంద్రంగా నిలిచిన మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో పరిస్థితులు రోజురోజుకు ఆందోళనకరంగా మారుతున్నాయి. అభివృద్ధి, శుభ్రత అనే హామీలతో అధికారంలోకి వచ్చిన పాలకులు ఇప్పుడు ప్రజల సమస్యలను పట్టించుకోకపోవడంతో కాలనీవాసుల అసంతృప్తి చెలరేగుతోంది. గ్యాస్ గోదాంకు వెళ్లే ప్రధాన దారిలోని సైడ్ కాల్వలు చెత్తాచెదారంతో నిండిపోయి ఉన్నాయి. కాల్వలలో నీళ్లు నిలిచిపోవడంతో అక్కడ దుర్వాసనలు తీవ్రంగా వ్యాపిస్తున్నాయి. రోజూ ఆ దారిలో ప్రయాణించే ప్రజలు ముక్కు మూసుకుని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాల్వలలో పేరుకున్న నిల్వ నీరు దోమల పెంపక కేంద్రాలుగా మారింది. దాంతో డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం పెరిగిందని స్థానికులు ఆందోళన వ్యక్తం



చేస్తున్నారు. ఇప్పటికే కొన్ని ఇళ్లలో జ్వరాలతో బాధపడుతున్న వారు ఉన్నారనే సమాచారం వినిపిస్తోంది. ఆరోగ్య శాఖ తరఫున ఎలాంటి ప్రత్యేక శుభ్రత కార్యక్రమాలు లేదా ఫాగింగ్ చర్యలు కనిపించకపోవడం పరిస్థితిని మరింత దిగజారుస్తోంది. ఎన్నికల సమయంలో "గ్రామాన్ని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దుతాం", "పారిశుధ్యానికి ప్రాధాన్యం ఇస్తాం" అంటూ హామీలు ఇచ్చిన నాయకులు, పదవి దక్కిన తర్వాత ప్రజల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కాలనీవాసులు





మండిపడుతున్నారు. ప్రజల ఆరోగ్యం కంటే రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. "మా సమస్యలను ఎవరికి చెప్పాలి? చెత్త తొలగించండి, కాల్వలు శుభ్రం చేయండి అని ఎన్నిసార్లు అడిగినా స్పందన లేదు. అనారోగ్యం వచ్చాక చర్యలు తీసుకోవడం కన్నా ముందే జాగ్రత్తలు తీసుకోవాలి" అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పరిస్థితిని పరిశీలించి వెంటనే చెత్త తొలగింపు, కాల్వల శుభ్రత, ఫాగింగ్ వంటి చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పారిశుధ్యం కేవలం హామీలకే పరిమితం కాకుండా, కార్యరూపంలో కనిపించాలని కోరుకుంటున్నారు. గణపురంలో పేరుకుపోతున్న చెత్త కుప్పలు కేవలం దుర్వాసననే కాకుండా పాలకుల నిర్లక్ష్యానికి ప్రతీకగా మారుతున్నాయి. ప్రజల ఆరోగ్యం కాపాడటం స్థానిక పాలకుల ప్రాథమిక బాధ్యత. ఇప్పటికైనా స్పందించి తగిన చర్యలు తీసుకుంటారా? అన్నదే ఇప్పుడు అందరి ప్రశ్న.

# సహజ రంగులతో హోలీ వేడుకలు

## సుజాత విద్యా నికేతన్ ఉన్నత పాఠశాలలో పర్యావరణ మిత్ర యూనిట్ ఆధ్వర్యంలో




**హసన్ పర్తి, మార్చి 2 (పీపుల్స్ డైరీ) : :** 66వ డివిజన్ కేంద్రంలోని సుజాత విద్యా నికేతన్ ఉన్నత పాఠశాలలో పర్యావరణ మిత్ర యూనిట్ ఆధ్వర్యంలో సోమవారం కాలుష్య రహిత హోలీ ఉత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారామ్ కర్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సప్తవర్ణాలతో శోభాయమానమైన వసంతోత్సవ కేళి హోలీ ఆనందోత్సాహాలకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. ప్రకృతి రంగులతో వసంతాన్ని ఆహ్వానించే ఈ పండుగను సాంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని సూచించారు. ఇటీవలి కాలంలో విషపూరిత రసాయనాలతో తయారైన రంగులు వినియోగించడం వల్ల చర్మవ్యాధులు, అలర్జీలు, ఆస్తమా, కంటిచూపు సమస్యలు, వెంట్రుకల రంగు మార్పు వంటి అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సహజసిద్ధంగా లభించే పసుపు, కుంకుమ, బుక్క గులాలు, చెట్ల పూలతో తయారుచేసిన రంగులను వినియోగించాలని సూచించారు. వీటి వల్ల ఎటువంటి హాని కలగదని, శరీరానికి కాంతి, సౌందర్యం పెరుగుతాయని పేర్కొన్నారు. విద్యార్థులు విషరహిత, కాలుష్య రహిత హోలీని జరుపుకుని పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని రంగుల పండుగను ఆనందంగా జరుపుకున్నారు. వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు జూపాక నాగరాజు, ఏ. వెంకట్, ఈ. ప్రవీణ్, పి. వెంకటేశ్వర్లు, వై. అరుణ, జి. సంధ్య, సిహెచ్. సంధ్య, సిహెచ్. సుచిత్ర, ఎల్. సరిత, పి. మౌనిక, జి. దేవిక, సబిహా బేగం, ప్రవళిక, దేవిక, భవాని, సుధారాణి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించాలి

- కరీంనగర్ కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన టీడబ్ల్యూజేఎఫ్ ప్రతినిధులు

**హుస్నాబాద్ పీపుల్స్ డైరీ మార్చ్ 2 :**కరీంనగర్ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన చిత్రా మిశ్రా ను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కోకన్వీనర్, జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు సోమవారం రోజున కలెక్టర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కు పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఫెడరేషన్ డైరీని కలెక్టర్ కు అందించారు. జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేయాలని కోరారు. జిల్లాలోని జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను కలెక్టర్ కు వివరించారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ ను కలిసిన వారిలో ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్



సభ్యులు గాదె కరుణాకర్ రావు, నరేందుల ప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి కిరణ్, నాయకులు సుదర్శన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# సహజ సిద్ధమైన రంగులతో హోలీ వేడుకలు




**హుస్నాబాద్ టౌన్: (పీపుల్స్ డైరీ) మార్చి 1 :** గవర్నమెంట్ డిగ్రీ కళాశాల హుస్నాబాద్ లో హోలీ పండుగను సహజ సిద్ధమైన మొక్కల నుండి తయారుచేసిన రంగులను మాత్రమే వాడి సంబరాలు జరుపుకోవాలని విద్యార్థులలో చైతన్యాన్ని తీసుకురావడానికి బోటనీ డిపార్ట్మెంట్ మరియు పర్యావరణ క్లబ్బు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి మాట్లాడుతూ విద్యార్థులు సహజ సిద్ధమైన, తక్కువ ఖర్చుతో తయారు చేసిన, ఏ విధమైన సైడ్ ఎఫెక్ట్స్ లేనటువంటి, పర్యావరణహిత రంగులను మాత్రమే వాడి హోలీ సంబరాలు జరుపుకోవాలని కుటుంబమంతా సుఖసంతోషాలతో ఉండాలని, హోలీ వేడుకలలో కోడిగుడ్లను వాడవద్దని విద్యార్థులను కోరారు. కళాశాలలో సైన్స్ విద్యార్థులు, బోటనీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బాలరాజు ఆధ్వర్యంలో చుట్టూ ఉన్న పరిసరాలలో దొరికే మోదుగ పూలు, బంతిపూలు, మందార ఆకులు మరియు పూలు మొదలగు వాటిని మెత్తగా రుబ్బి నీళ్లు కలిపి రంగులను తయారు చేశారు. ఆ రంగులతో విద్యార్థులు హోలీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అనిల్ కుమార్ మరియు డాక్టర్ ఇందిరా నాయనా దేవి, డాక్టర్ చంద్రమౌళి, డాక్టర్ షబ్బీ ఫాతిమా, సుధా మాధురి, కుమారస్వామి, రాజ్యలక్ష్మి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి పనులను ప్రారంభించిన కౌన్సిలర్



**సంగారెడ్డి మార్చి 02 పీపుల్స్ డైరీ :-** సదాశివపేట పట్టణంలో శాస్త్రిరోడ్డు ను అభివృద్ధి చేయాలనే దృక్పథంతో శ్రీ జగ్గారెడ్డి మరియు నిర్మల జగ్గారెడ్డి 73 లక్షలతో మంజూరు చేయి ంచినందుకు, వారికీ ప్రతేక్య ధన్యవాదములు అదేవిధంగా ఈ వార్డుకు రెండు బోర్లు మరియు 24 లక్షలతో అంతర్గత అండర్ గ్రౌండ్ డ్రైన్,సిసి రోడ్లు మంజూరు చేయిం చారు. ఇక ముందు కూడా వార్డులోని సమస్యలను పరిష్కరించేందుకు అన్నివిధాలుగా అండగా ఉంటానని అన్నారు. ప్రభుత్వం తరపున అందే సంక్షేమ పథకాలు అన్ని కుడా సకాలంలో అందేవిధంగా మన సదశివాపేట ను అభివృద్ధి పదంలో నడిపేందుకు కృషి చేస్తానని శ్రీ జగ్గారెడ్డి హామీ ఇచ్చారు అని అన్నారు. ఈ సందర్బంగా 18వ వార్డు కౌన్సిలర్ బిట్ల నికిత ప్రేమ్ మరియు వార్డు ప్రజలు గౌరవ శ్రీ జగ్గారెడ్డి గారికి, నిర్మల జగ్గారెడ్డి గారికి ధన్యావాదాలు తెలియచేసారు.

# వైద్యరత్న బంగారు నంది అవార్డు గ్రహీత డా.ధర్మ నాయక్..!



**హుస్నాబాద్ టౌన్ : (పీపుల్స్ డైరీ) మార్చి 2 :**హుస్నాబాద్ మండలం బల్లునాయక తండాకు చెందిన డా.లావుడ్య ధర్మ నాయక్, హుస్నాబాద్ పట్టణం లో గత 11 సంవత్సరాలుగా సురక్ష హాస్పిటల్ ద్వారా స్థానిక ప్రజలకు అనేక ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహణతో పాటు వివిధ రకాల వైద్య సేవలు సామాన్యులకు కూడా అందుబాటు లో ఉండేలాగా వైద్య సదుపాయాలు అందిస్తున్నారు అని వారు చేస్తున్న సేవల ద్వారా ప్రజల్లో మంచి గుర్తింపు పొందినారు ఇందుకు గాను వారి సేవలను గుర్తించి హైదరాబాద్ కు చెందిన "మెగా హెల్పింగ్ ఫౌండేషన్"వారి నిన్నటి రోజున బిర్లా ఆడిటోరియం హైదరాబాద్ లో సంస్థ చైర్మన్ శిరీష రెడ్డి ఆధ్వర్యంలో ప్రముఖ సినీ నిర్మాత ,రాజకీయ ప్రముఖులు,అంబికా కృష్ణగారి చేతుల మీదగా నంది అవార్డును అందించడం జరిగింది. అంతేకాకుండా ఇంతకుముందు కూడా ప్రభుత్వ(2014 లో హుస్నాబాద్ నియోజక వర్గ ఉత్తమ వైద్యుడిగా మాజీ శాసన సభ్యులు సతీష్ కుమార్,2018 లో దుబ్బాక మాజీ శాసన సభ్యులు సోలిపేట రామలింగారెడ్డి,2021 లో కోవిడ్ సమయంలో,ఎల్లారెడ్డి పేట మండల ఉత్తమ వైద్యుడిగా మాజీ మంత్రివర్యులు కేటీఆర్ చేతుల మీదుగా)ప్రశంస పత్రాలు గెలుపొందారు

# ఆరోగ్య లక్ష్మి నూతన కమిటీ ఆధ్వర్యంలో అంగన్వాడి పిల్లలకు యూనిఫామ్స్ పంపిణీ

## గ్రామ సర్పంచ్ దాసారపు సరోజన రాజేంద్రప్రసాద్



**వీణవంక, మార్చ్ 2 ( పీపుల్స్ డైరీ) :** మండలం కేంద్రంలోని అంగన్వాడి సెంటర్లలో సోమవారం ఆరోగ్యలక్ష్మి నూతన కమిటీ ఆధ్వర్యంలో అంగన్వాడి పిల్లలకు గ్రామ సర్పంచ్ దాసారపు సరోజన రాజేంద్రప్రసాద్ చేతుల మీదుగా యూనిఫామ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ. తెలంగాణలో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం అంగన్వాడీల బలోపేతానికి ఆరోగ్య లక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టిందని, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, ప్రీస్కూల్ పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా గుడ్లు, పాలు, పౌష్టికాహారం, బాలామృతం, కురుకురేలను అందిస్తూ, మహిళల ఆరోగ్య సంక్షేమానికి కృషి చేస్తుందని, గర్భిణీ మహిళలు, బాలింతలు, పిల్లలకు ఆరోగ్య సంరక్షణకు సరైన సమయంలో టీకాలు అందించాలని,అంగన్వాడి కేంద్రాలను ఉపయోగించుకొని, ఆరోగ్యవంతమైన జీవనాన్ని పొందాలని ప్రీస్కూల్ పిల్లలకు ఏక రూపు దుస్తులను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తో పాటుగా, గ్రామ కార్యదర్శి యశోద, అంగన్వాడి టీచర్లు, ఏఎన్ఎం,ఆశాలు, ఆయాలు,గర్భిణీలు, బాలింతలు, ప్రీస్కూల్ పిల్లలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

పీపుల్స్‌డైరీ

కరీంనగర్

మంగళవారం 3 మార్చ్ 2026

సంపుటి : 18, సంచిక : 13



## కొత్త జిల్లా కలెక్టర్ కు పుష్ప గుచ్ఛమ్ తో స్వాగతం పలికిన దేవునూరి శ్రీనివాస్



**వీణవంక మార్చి 02( పీపుల్స్ డైరీ ) :** మండలంలోని శ్రీరాముల పేట గ్రామానికి చెందిన సామజిక కార్యకర్త రాష్ట్రపతి స్కౌట్ అవార్డు గ్రహీత దేవునూరి శ్రీనివాస్ నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఐఏఎస్ ను మర్యాద పూర్వకంగా కలసి పూల మొక్క తో స్వాగతం పలికారు.

## నూతన కౌన్సిలర్ ని సన్మానించిన ఎమ్మార్పీఎస్ నాయకులు.



**హుజురాబాద్ టౌన్ ఫిబ్రవరి 02 (పీపుల్స్ డైరీ) :**హుజురాబాద్ మున్సిపాలిటీ కి ఇటీవల జరిగిన ఎన్నికల్లో 6 వ వార్డు కౌన్సిలర్ గా ఎన్నికైన ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ కుమార్తె విద్యావంతురాలైన బండ సింధుజను ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా శాలువాతో సన్మానించారు. గత ఐదు దశాబ్దాలుగా రాష్ట్ర రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించిన బండ శ్రీనివాస్ ఎంపీటీసీ స్థాయి నుండి అంచలంచలుగా రాష్ట్రస్థాయి నాయకుడిగా ఎదిగి తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా పనిచేశారు. హుజురాబాద్ లో అన్ని వర్గాల ప్రజలతో ఉన్న పరిచయాలు ప్రజల సమస్యల పట్ల కృషి చేసే స్వభావం ఉన్నందువల్ల శ్రీనివాస్ కూతురు బండ సింధుజ చిన్న వయస్సులోనే కౌన్సిలర్ గా గెలిచి రాజకీయ రంగ ప్రవేశం చేశారు .ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్, ఎంఈఫ్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ జిల్లా కార్యదర్శి డాక్టర్ తడికమళ్ళ శేఖర్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రుద్రారపు రామచంద్రం, ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు తునికి వసంత్ , సీనియర్ జర్నలిస్టు బత్తుల రాజలింగం, ఇజ ఉద్యోగి మొలుగూరి కొమరయ్య , మొలుగు శ్రీధర్ లు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు ఉపాధి కల్పనే ద్యేయంగా జాబ్ మేళా



**సంగారెడ్డి మార్చి 02పీపుల్స్ డైరీ :** –రాయికోడ్ మండలం సింగీతం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం సర్పంచ్ కె.శ్రావణి నిరంజన్ ఆధ్వర్యంలో మండలంలోని నిరుద్యోగులకు ఉపాధి కల్పనే ద్యేయంగా జాబ్ మేళాను నిర్వహించారు,ప్రముఖ సంస్థ పుస్కాల్ అగ్రిటెక్ లిమిటెడ్ కంపెనీలో అగ్రి రిటైల్ సేల్స్ ఆఫీసర్స్ మరియు ఇతర పోస్టులకు ఇంటర్,డిగ్రీ విద్యార్హతలు కలిగిన అభ్యర్థులకు కంపెనీ ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించారు.ఈ ఇంటర్వ్యూలో ఎంపికైన వారికి మా సంస్థ స్టోర్ లలో ఉద్యోగం కల్పిస్తామని ప్రతినిధులు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ శ్రావణి నిరంజన్ మాట్లాడుతూ ఈరోజు నిర్వహించిన జాబ్ మేళాకు అనూహ్య స్పందన వచ్చిందని సుమారు 30 నుండి 40 మంది గ్రామ మరియు పరిసర ప్రాంతాల యువత పాల్గొన్నారని అలాగే ముందు కూడా నిరుద్యోగులకు ఉపాధి కల్పనే ద్యేయంగా మరిన్ని ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు,కంపెనీల సహకారంతో జాబ్ మేళా నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నిరంజన్, ఉపసర్పంచ్ పీజీ మహేష్,వార్డ్ ప్రభాకర్, యాదమ్మ,మొగులయ్య,ప్రశాంత్,టి.మొగులయ్య, యువకులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధం... ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**అల్లకల్లోలంగా మారిన పశ్చిమాసియా**

**24 గంటల హెల్ప్ లైన్ నెంబర్లతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు**



ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ హత్యకు ప్రతీకారంగా ఇరాన్ ప్రతిదాడులు చేపట్టింది. దీంతో పశ్చిమాసియా అల్లకల్లోలంగా మారింది. అమెరికాతో చర్చల ప్రసక్తి లేదని, ఈ యుద్ధాన్ని తాము ప్రారంభించలేదని, ఇజ్రాయెల్ అధికార కాంక్ష కారణంగా ఇది ప్రారంభమైందని ఇరాన్ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. యుద్ధం ఆపేందుకు మధ్యవర్తులతో చర్చలకు తాము సుముఖంగా లేమని ఇరాన్ స్పష్టం చేసింది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది.పశ్చిమాసియా దేశాల్లోని తెలంగాణ పౌరుల సహాయం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు దీనిని ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. విదేశాంగ శాఖ, సంబంధిత భారత రాయబార కార్యాలయాలతో తెలంగాణ భవన్ అధికారులు ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నారని తెలిపారు. ఆయా దేశాల్లోని పౌరులకు ఇబ్బందికర పరిస్థితి తలెత్తితే కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలని కోరారు. 24 గంటలు అందుబాటులో ఉండే కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్లను అధికారులు తెలిపారు. హెల్ప్ లైన్ నెంబర్లు ఇవే – 871999044, 9958322143, 9910014749, 9643723157.

## రంగుల హోలీ మీ జీవితాలలో వెలుగులు నింపలి- విషాదం ఉండొద్దు

- హోలీ పండుగను సంప్రదాయ పద్ధతుల్లో సహజ సిద్ధమైన రంగులతో జరుపుకోవాలి
- మద్యం సేవించి వాహనాలు నడపరాదు, బైకులపై పెద్ద శబ్దాలు చేస్తూ గుంపులుగా తిరిగి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు
- లోతట్టు ప్రదేశాల్లో, చెరువుల్లో ప్రాజెక్టులలో స్నానాలు చేయునప్పుడు జాగ్రత్తలు పాటించాలి
- మండలప్రజలకు హోలీ పండగ శుభాకాంక్షలు -ఝరాసంఘం ఎస్సై క్రాంతి పాటిల్




**సంగారెడ్డి మార్చి 02 పీపుల్స్ డైరీ :-** హోలీ పండుగను సంప్రదాయ పద్ధతుల్లో, సహజ సిద్ధమైన రంగులను ఉపయోగిస్తూ ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవాలని ఝరాసంఘం ఎస్సై క్రాంతికుమార్ పాటిల్ సూచించారు. పండుగ సందర్భంగా ఎవరూ మద్యం సేవించి వాహనాలు నడపరాదని హెచ్చరించారు. వాహనాలపై, ఇష్టం లేని వ్యక్తులపై బలవంతంగా రంగులు లేదా రంగు నీళ్లు చల్లడం వంటి చర్యలకు పాల్పడకూడదన్నారు. బైకులపై, కార్లలో గుంపులుగా తిరుగుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే అట్టి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.యువత వాహనాలు నడిపేటప్పుడు అతివేగం, ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్ చేయకూడదని సూచించారు. పండుగ సందర్భంగా ఎలాంటి శాంతిభద్రతా సమస్యలు తలెత్తకుండా సున్నిత ప్రదేశాలలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో డయల్-100, పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. హోలీ అనంతరం చెరువులు, లోతట్టు ప్రాంతాలలో స్నానాలు చేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లల కార్యకలాపాలను తరచూ గమనిస్తూ, సరైన మార్గనిర్దేశం చేయాలని, ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు.ఈ రంగుల హోలీ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం, ఐశ్వర్యం, ఆరోగ్యం నింపాలని ఆకాంక్షిస్తూ ఝరాసంఘం మండల ప్రజలకు, పోలీసు సిబ్బందికి జిల్లా పోలీసు శాఖ తరపున హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## కుల గణన సర్వే చేయించు కుని పై సలియ్యలే ..జిల్లా అంతటా ఇదే పరిస్థితి

- ప్రజా వాణి లో పిర్యాదు చేసిన బొంతు పల్లి సర్పంచ్ బావు సంపత్ ఉపసర్పంచ్ చదువు జితేందర్ రెడ్డి



**వీణవంక మార్చి 02( పీపుల్స్ డైరీ) :** బొంతు పల్లి గ్రామ సర్పంచ్ ఉపసర్పంచ్ కలిసి జిల్లా కలెక్టర్ కు ప్రజా వాణి లో పిర్యాదు చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2024 సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా కుల గణన సర్వే చేపట్టగా పని చేసిన వారికి అట్టి డబ్బులు రాలేదని వారు పిర్యాదు చేశారు. తరువాత బావు సంపత్, చదువు జితేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. 2024 చివర్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా కుల, సామాజిక, రాజకీయ ఆర్థిక, విద్య తదితర అంశాలతో కూడిన సమగ్ర సర్వే చేయడం అందరికి తెలిసిందే అన్నారు. అట్టి సర్వే లో భాగంగా వీణవంక మండలంలో మండల స్థాయి అధికారులను సూపర్ వైజర్సుగా, పంచాయతీ కార్యదర్శులు, వీఓ, అంగన్వాడీ ఉపాధ్యాయులను, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులను ఎ న్యుమ రేటర్లుగా, ప్రభుత్వ,ప్రవేట్ వారిని డాటా ఎంట్రీ ఆపరేటర్లుగా మొత్తం 280 మందికి పైగా ప్రభుత్వం చేపట్టిన సర్వేలో పని చేసారని జితేందర్ రెడ్డి అన్నారు. సూపర్ వైజర్లకు,ఎన్యూమరే టార్లకు 12500, 12000 చొప్పున, డాటా ఎంట్రీ వారికి ఒక ఫామ్ కి ప్రభుత్వం వారికీ 15 రూపాయలు ప్రవేట్ వారికి 30 రూపాయలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిన విషయం విధితమే. పైన తెలిపిన లెక్కన మండలంలో పనిచేసిన వారికి 20 లక్షల రూపాయలు రావాలిసి ఉందని, ఒక్క డాటా ఎంట్రీ చేసిన 135 మందికి 493200 లక్షల రూపాయలు రావాలి అని ఇందులో ప్రవేట్ వారే చాలా మంది ఉన్నారని చదువు జితేందర్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వఉద్యోగులు వారి,వారి విధులు నిర్వహిస్తూనే ప్రభుత్వం చేపట్టిన సర్వేలో పని చేసారని వారు గుర్తు చేసారు. ఇట్టి రూపాయలు కేవలం వీణవంక మండలంకే కాదని జిల్లా అంతటా ఉందని వారన్నారు. సర్వే చేసిన వారికీ డబ్బులు రాష్ట్ర ప్రభుత్వం నుండి రాలేదా లేక జిల్లా స్థాయి లో ఆగిపోయావా అనే విషయం పరిశీలన చేసి, జిల్లాలో సర్వేలో పనిచేసిన వారందరికీ వెంటనే డబ్బులు అందేలా చూడాలని బావు సంపత్, చదువు జితేందర్ రెడ్డి జిల్లా కలెక్టర్ ను కోరారు.

## సీసీ కెమెరాలు ప్రారంభించిన కాజీపేట ఏసిపి పింగిలి ప్రశాంత్ రెడ్డి

- సీసీ కెమెరాలను బహుకరించిన గాజుల రమేష్( చిన్న)



**కమలాపూర్ మార్చి 02 ( పీపుల్స్ డైరీ) :**హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం పరిధిలోని గూడూరు గ్రామానికి చెందిన కుమ్మరి రమేష్( చిన్న ) సొంతంగా లక్ష రూపాయలు ఖర్చు తో 12 సీసీ కెమెరాలను గ్రామంలో ఏర్పాటు చేశాడు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాజీపేట ఏసిపి పింగిలి ప్రశాంత్ రెడ్డి ఆహ్వానించడం జరిగింది. సీసీ కెమెరాల ప్రారంభానికి వచ్చిన పింగిలి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని సీసీ కెమెరా ప్రాధాన్యత ఎంతో ప్రాముఖ్యమైనదని సి సి కెమెరా లు సమాజానికి వ్యవస్థకు ఎంతో తోడ్పాటుగా ఉంటాయని అవాంఛనీయ సంఘటనలు జరిగిన సందర్భాలలో సాక్షాలుగా నిలుస్తాయని అటువంటి సీసీ కెమెరాల ఆలోచనతో ఒక సామాన్యుడు ముందుకు రావడం చాలా గర్వకారణమని అన్నారు. ఒక సిసి కెమెరా వంద మంది పోలీసులతో సమానంగా భావించవచ్చు అని అన్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ తనకు జీవితంలో ఎదురైనా చిన్న చిన్న సంఘటనలు దృష్టిలో ఉంచుకొని ఇటువంటి మంచి ఆలోచన వచ్చిందని గ్రామంలోని వాహన ప్రమాదాలు అవాంఛనీయ సంఘటనలు దొంగతనాలు జరిగినయెడల ప్రజలందరికీ ఎంతో తోడుపాటుగా ఉంటాయని ఈ సీసీ కెమెరాలను ఏర్పాటు చేశానని అన్నారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ సిఐ నవీన్ యాదవ్, ఎస్సై మధు, ఎస్సై దిలీప్ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోడేటి బిక్షపతి, మార్కెట్ డైరెక్టర్ జనగాని శివకృష్ణ, బొల్లం రాజిరెడ్డి, రాజేష్, గూడూరు కాంగ్రెస్ నాయకులు భాష బోయిన రమేష్, పాకరాజు, పాక చంద్రమౌళి, కొండపాక మానేష్, వెంగళ శివానందం, ఎర్ర గొల్ల అనిల్, పత్తిపాక విష్ణు, కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తున్న చర్యలు శూన్యం

- ప్రజావాణి లో ఏవో గణేష్ పై జిల్లా కలెక్టర్ కు రైతుల ఫిర్యాదు



**వీణవంక మార్చి 02( పీపుల్స్ డైరీ):** వీణవంక గ్రామానికి చెందిన రైతుల ఆవేదన.ఏవో గతకొద్ది నెలలుగా సరియైన సమయానికి విధులకు రావడం లేదు వచ్చినా కూడా కొంతసేపు ఉండి వెల్లిపోతున్నాడనీ రైతులకు అందుబాటులో ఉండకుండా చాలా ఇబ్బందులకు గురిచేస్తున్నాడు. వ్యనసాయ దారులను పట్టించుకొవడం లేదు వ్యవసాయానికి సంభందించిన ధరఖాస్తులు స్వీకరించకుండా వాటి సమస్య పరిష్కారం చేయకుండా చాలా భాదలకు గురి చేస్తున్నాడని. వీణవంక గ్రామాలో గల ఎరువుల దుకాగాదారులతో వత్తాసు పలుకుతు వారితో కుమ్మక్కై యూరియా డి.ఏ.పి ఇతర ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తున్నారని, రైతులు గత డిసెంబర్ నెలలో డి.ఏ.పి విషయంలో ధర 1350 రూపాయలు ఉండాగా 1450 రూపాయల ధరలకు అమ్ముతున్నారని చెప్పిన పట్టించుకోవడం లేదని సమయానికి అందుబాటులో ఉండటం లేదు "ఫోన్ ఎత్తడం లేదు.ఎత్తిన నిర్లక్ష్యపు సమాధానం చెప్తున్నాడని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు నీల శ్రీనివాస్ కంకల సంతోష్, కూచనపల్లి గణేష్ కూచననపల్లి కుమారస్వామి, రెడ్డి రాజుల సంపత్, పాల్గొన్నారు.

## వరంగల్‌లో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు ప్రభుత్వం సన్నాహాలు

- ధర్మసాగర్ మండలంలో 30 ఎకరాల కుడా భూమిని గుర్తించిన అధికారులు
- సీఎం రేవంత్ సానుకూలంగా స్పందించారని వెల్లడించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- తెలంగాణ స్పోర్ట్స్ పాలసీ 2025లో భాగంగా క్రీడా మౌలిక వసతుల అభివృద్ధి



తెలంగాణను దేశ క్రీడా రాజధానిగా మార్చాలనే లక్ష్యంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా వరంగల్ క్రికెట్ అభిమానుల చిరకాల స్వప్నాన్ని నెరవేర్చేందుకు అడుగులు ముందుకు వేస్తోంది. ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన క్రికెట్ స్టేడియం నిర్మాణానికి ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించింది. సీఎం రేవంత్ రెడ్డి దీనిపై సానుకూలంగా స్పందించినట్లు స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వెల్లడించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎంపీలు ఇటీవల కడియం శ్రీహరి నేతృత్వంలో సీఎం రేవంత్ రెడ్డిని కలిసి, జిల్లాలో క్రికెట్ స్టేడియం ఆవశ్యకతను వివరించారు. యువత ఆకాంక్షలను పరిగణనలోకి తీసుకున్న సీఎం, వెంటనే అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. దీంతో అధికారులు స్టేడియం నిర్మాణానికి అనువైన స్థలాన్ని గుర్తించారు. ధర్మసాగర్ మండలం ఉనికిచర్ల శివారులో 163వ నంబర్ జాతీయ రహదారికి సమీపంలో ఉన్న కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా)కు చెందిన 30 ఎకరాల భూమిని దీనికోసం ప్రతిపాదించారు. ఈ వివరాలతో కూడిన ఫైల్‌ను రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసుల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్‌కు అందజేశారు. ప్రస్తుతం ఈ ఫైల్ ప్రభుత్వ పరిశీలనలో ఉంది.ఇటీవల ప్రకటించిన 'తెలంగాణ స్పోర్ట్స్ పాలసీ 2025'లో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం క్రీడా మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తోంది. 2036 ఒలింపిక్స్‌లో తెలంగాణ క్రీడాకారులు పతకాలు సాధించడమే ప్రధాన లక్ష్యంగా ఈ పాలసీని రూపొందించారు. ఇందులో భాగంగా హైదరాబాద్ గచ్చిబౌలిలో 200 ఎకరాల్లో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుతో పాటు 119 నియోజకవర్గాల్లో మినీ స్టేడియాలు, ప్రతి లోక్‌సభ నియోజకవర్గంలో స్పోర్ట్స్ స్కూల్ నిర్మించాలని నిర్ణయించారు. వరంగల్‌లో స్టేడియం నిర్మాణానికి త్వరలోనే అనుమతులు లభించే అవకాశం ఉందని నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇది కార్యరూపం దాల్చితే ఓరుగల్లు కీర్తి మరింత పెరగడమే కాకుండా అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇచ్చే అవకాశం లభిస్తుంది. ఇది స్థానిక క్రీడాకారులకు గొప్ప ప్రోత్సాహాన్ని అందిస్తుందని క్రీడా విశ్లేషకులు భావిస్తున్నారు.

# హైడ్రా ఇళ్ల కూల్చివేతపై బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం

- హైడ్రా పేదల ఇళ్ళను కూల్చుతోందని విమర్శలు
- పెద్దల ఇళ్లు హైడ్రాకు కనిపించడం లేదని ఆరోపణ
- బాన్సువాడలో హిందూ యువకులను అరెస్టు చేశారన్న బండి సంజయ్
- హిందువులు ఇప్పటికైనా ఉద్యమించాలని పిలుపు
- ఇంకా ఎన్నాళ్ళు ఈ దాడులు భరిస్తారని ప్రశ్నించిన బండి సంజయ్

హైదరాబాద్ నగరంలో హైడ్రా పేదల ఇళ్ళను కూల్చుతోందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రధాని ఆవాస్ యోజన కింద 4 కోట్ల ఇళ్లను నిర్మిస్తే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం కూల్చివేత ప్రభుత్వంగా మారిందని విమర్శించారు. హైడ్రాకు పెద్దవాళ్ల ఇళ్లు కనిపించడం లేదని ఆరోపించారు. కేవలం పేదల ఇళ్లు మాత్రమే కూల్చుతున్నారని అన్నారు. కామారెడ్డిలో నిర్వహించిన మీడియా సమావేశంలో బండి సంజయ్ మాట్లాడుతూ, బఫర్ జోన్‌లో, ఎఫ్‌టీఎల్‌లో ఉన్న ఎన్ని ఇళ్లను కూల్చివేశారో లెక్కలు తీయడానికి సిద్ధమా అని సవాల్ చేశారు. మూసీ ఒడ్డున గాంధీ విగ్రహం పేరిట, ఖమ్మంలో భూదాన్ పేదల ఇళ్ల కూల్చివేతలు చేపట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందూ సమాజం జాగృతం కావాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. హిందువులు రోడ్ల మీదకు వచ్చి కాంగ్రెస్, మజ్లిస్ పార్టీల మెడలు వంచాల్సిందేనని అన్నారు. ఇంకా ఎన్ని రోజులు ఇలాంటి దాడులను భరిస్తామని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం బొట్టు పెట్టుకుని దేవుడిని మొక్కడంతో సరిపోదని అన్నారు. దేవాలయాలపై దాడులు జరిగినప్పుడు స్పందించని వాడు హిందువే కాదని బండి సంజయ్ అన్నారు. ముత్యాలమ్మ గుడి మీద దాడి చేసినా, మరే గుడిపై దాడి చేసినా స్పందించేది బజరంగ్ దళ్, హిందూవాహిని, హిందూ సంస్థలు, బీజేపీ మాత్రమే అన్నారు. కానీ సామాన్య హిందూ సమాజం ఇలాంటి దాడులను ఖండించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బాన్సువాడలో అమాయకులైన హిందూ యువకులను అరెస్టు చేసి జైల్లో పెడితే వారి కుటుంబాలు కన్నీళ్లు పెడుతున్నాయని అన్నారు. చాంద్రాయణగుట్టలో చారిత్రాత్మక హనుమాన్ దేవాలయంపై దాడి జరిగితే కూడా హిందువులు బయటకు రావడం లేదని అన్నారు. ఇదేం పద్ధతి... హిందూ సమాజం ఇలాంటి దాడులను ఇంకా ఎన్నాళ్లు భరిస్తుందని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో అనేక దేవాలయాలపై దాడులు జరిగాయని అన్నారు. తాను ఇతర ప్రార్థనాలయాల గురించి మాట్లాడటం లేదని, కానీ హిందువుగా తమ దేవాలయంపై దాడి జరుగుతుంటే



ప్రశ్నిస్తున్నానని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలలోని హిందూ నాయకులు, కార్యకర్తలు ఒక్కసారి అర్థం చేసుకోవాలని, దేవాలయాలపై దాడులు జరుగుతుంటే స్పందించాలని బండి సంజయ్ విజ్ఞప్తి చేశారు. హిందూ ధర్మ పరిరక్షణ కోసం అన్ని పార్టీల జెండాలు పక్కన పెట్టి కేవలం కాషాయ జెండాను పట్టుకుని కొట్లాడుదామని పిలుపునిచ్చారు. బాన్సువాడలో జరిగిన ఘటన దురదృష్టకరమని అన్నారు.

# తెలుగు రాష్ట్రాలపై భానుడి ప్రతాపం.. ఈసారి ఎండలు మామూలుగా ఉండవు!

- తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండుతాయన్న ఐఎండీ
- సాధారణం కంటే ఎక్కువ రోజులు వడగాల్పుల ప్రభావం
- ఉత్తర తెలంగాణ జిల్లాల్లో 45 డిగ్రీలు దాటే అవకాశం
- తమిళనాడులోనూ మూడు నెలల పాటు ఎండల తీవ్రత

తెలుగు రాష్ట్రాల ప్రజలకు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) గట్టి హెచ్చరికలు జారీ చేసింది. ఈ ఏడాది మార్చి నుంచి మే నెల వరకు (ఎంఏఎం సీజన్... మార్చి-ఏప్రిల్-మే) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఎండల తీవ్రత అత్యధికంగా ఉండనుందని స్పష్టం చేసింది. సాధారణంగా వేసవిలో ఉండే ఉష్ణోగ్రతల కంటే ఈసారి పరిస్థితి మరింత తీవ్రంగా ఉంటుందని, ముఖ్యంగా వడగాల్పుల రోజులు గణనీయంగా పెరుగుతాయని ఐఎండీ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మహాపాత్ర వెల్లడించారు. ఇప్పటికే ఫిబ్రవరి నెలలో 2001 తర్వాత అత్యల్ప వర్షపాతం నమోదు కావడం, చలి తీవ్రత తక్కువగా ఉండటం రాబోయే కఠిన వేసవికి సంకేతాలని అధికారులు విశ్లేషిస్తున్నారు.



### తెలంగాణ, ఏపీల్లో పరిస్థితి ఇలా..

ఈ వేసవిలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో వడగాల్పులు వీచే రోజుల సంఖ్య 3 నుంచి 15 రోజుల వరకు, కొన్ని ప్రాంతాల్లో అంతకంటే ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ముఖ్యంగా తెలంగాణలోని ఉత్తర జిల్లాలపై సూర్యుడు నిప్పులు చెరిగే ప్రమాదం ఉంది. నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, మెదక్, సిద్దిపేట్, హనుమకొండ జిల్లాల్లో పగటి ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల సెల్సియస్‌ను దాటే అవకాశాలు మెండుగా ఉన్నాయి. గత ఏడాదితో పోలిస్తే ఈసారి ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. హైదరాబాద్‌లోనూ ఉష్ణోగ్రతలు 42 డిగ్రీల పైనే నమోదయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఎన్సో న్యూట్రల్ పరిస్థితులు ఏర్పడుతుండటంతో వాతావరణంలో ఈ మార్పులు చోటుచేసుకుంటున్నాయి.

### ఆరోగ్య భద్రత ముఖ్యం

తీవ్రమైన ఎండల కారణంగా వృద్ధులు, చిన్నారులు, దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు ఉన్నవారు బయట తిరగడం తగ్గించుకోవాలని ఐఎండీ సూచించింది. పెరిగే ఉష్ణోగ్రతలు ప్రజల ఆరోగ్యంపైనే కాకుండా నీటి వనరులు, విద్యుత్ డిమాండ్‌పైనా తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. ప్రభుత్వ యంత్రాంగం, స్థానిక సంస్థలు నీటి ఎద్దడి తలెత్తకుండా, వడదెబ్బ మరణాలు సంభవించకుండా ముందుగానే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని వాతావరణ శాఖ సూచించింది.

### తమిళనాడులో మిశ్రమ వాతావరణం

మరోవైపు పొరుగున ఉన్న తమిళనాడులోనూ పరిస్థితి భిన్నంగా ఏమీ లేదు. అక్కడ కూడా మార్చి నుంచి మే వరకు మూడు నెలల పాటు తీవ్రమైన ఉష్ణోగ్రతలు నమోదవుతాయని ఐఎండీ తెలిపింది. ముఖ్యంగా ఆ రాష్ట్ర ఉత్తర జిల్లాల్లో సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీల ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదు కానున్నాయి. అయితే, కొమరిన్ ప్రాంతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో పశ్చిమ కనుమల ప్రాంతాల్లోని జిల్లాల్లో మాత్రం రాబోయే రెండు నుంచి ఐదు రోజుల పాటు మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఇది స్థానికులకు కాస్త ఉపశమనం కలిగించవచ్చని వాతావరణ కేంద్రం పేర్కొంది. మిగిలిన ప్రాంతాల్లో మాత్రం పొడి వాతావరణంతో పాటు, చెన్నై వంటి నగరాల్లో ఉదయం వేళల్లో పొగమంచు కనిపించే అవకాశం ఉంది.

# దుబాయ్ లో చిక్కుకుపోయిన తుమ్మల నాగేశ్వరరావు.. క్షేమంగా ఉన్నానని వెల్లడి

- దుబాయ్‌పై క్షిపణులు ప్రయోగించిన ఇరాన్
- దుబాయ్ విమానాశ్రయంలో రాకపోకలు బంద్
- బంధువుని పరామర్శించేందుకు దుబాయ్ వెళ్లిన తుమ్మల

అమెరికా, ఇజ్రాయెల్ - ఇరాన్ మధ్య రేగిన భీకర పోరు ప్రపంచ దేశాల్లో ఆందోళన కలిగిస్తోంది. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మృతికి ప్రతీకారంగా ఇరాన్ క్షిపణులతో విరుచుకుపడుతుండటంతో గల్ఫ్ దేశాలన్నీ యుద్ధ క్షేత్రాలుగా మారాయి. ఈ అనూహ్య పరిణామాల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దుబాయ్‌లో చిక్కుకుపోయారు. తన కుటుంబ సభ్యుల్లో ఒకరు అనారోగ్యానికి గురి కావడంతో వారిని పరామర్శించేందుకు ఐదు రోజుల క్రితమే ఆయన దుబాయ్ వెళ్లారు. అయితే ఇరాన్ తన క్షిపణి దాడుల లక్ష్యాన్ని యూఏఈ, కువైట్, ఖతార్ వంటి దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలు, విమానాశ్రయాల వైపు మళ్లించడంతో అక్కడ యుద్ధ వాతావరణం నెలకొంది. భద్రతా కారణాల దృష్ట్యా దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అక్కడి ప్రభుత్వం తాత్కాలికంగా మూసివేయడంతో పాటు అన్ని విమాన సర్వీసులను రద్దు చేసింది. ప్రస్తుతం దుబాయ్‌పై ఇరాన్ దాడుల నేపథ్యంలో అక్కడి జనజీవనం పూర్తిగా స్థంభించిపోయింది. విమానాల రాకపోకలు నిలిచిపోవడంతో తుమ్మల నాగేశ్వరరావు తన కుటుంబంతో కలిసి అక్కడే ఉండిపోవాల్సి వచ్చింది. ప్రస్తుతం ఆయన సురక్షితంగానే ఉన్నప్పటికీ,



విమానాశ్రయ అధికారులు క్లియరెన్స్ ఇచ్చే వరకు స్వదేశానికి తిరిగి రావడం సాధ్యం కాదని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో తుమ్మల స్పందిస్తూ... తాను సురక్షితంగానే ఉన్నానని తెలిపారు. విమాన సర్వీసులు ప్రారంభమైన వెంటనే హైదరాబాద్ కు బయల్దేరుతానని చెప్పారు.

# కల్వకుంట్ల కవితను కలిసిన తారకరత్న భార్య అలేఖ్యారెడ్డి

- ఢిల్లీ లిక్కర్ కేసులో కవితకు ఊరట లభించడంపై అలేఖ్య హర్షం
- కవిత నివాసానికి వెళ్లి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపిన అలేఖ్య
- నిజం గెలిచిందంటూ సోషల్ మీడియాలో ఆసక్తికర పోస్ట్

ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు కోర్టు నుంచి భారీ ఊరట లభించిన విషయం తెలిసిందే. ఈ పరిణామం పట్ల ఆమె సన్నిహితులు, కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే దివంగత నందమూరి తారకరత్న అర్ధాంగి అలేఖ్యారెడ్డి .. కవితను స్వయంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కవిత కుటుంబ సభ్యులతో



కలిసి ఆమె విజయోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అలేఖ్యారెడ్డి తన ఇన్ స్టాగ్రామ్ ఖాతాలో కవితతో దిగిన ఫోటోను షేర్ చేస్తూ ఒక ఆసక్తికరమైన పోస్ట్ పెట్టారు. "నీ విజయం పట్ల చాలా సంతోషంగా ఉంది. నువ్వు నిరూపించుకున్నావ్.. నిజం వైపు నిలబడ్డావు.. చివరకు సాధించావు" అంటూ అలేఖ్య రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. గతంలోనూ అలేఖ్యారెడ్డి కల్వకుంట్ల కవితతో తనకున్న సుదీర్ఘ అనుబంధం గురించి సోషల్ మీడియాలో ప్రస్తావించారు. తమ స్నేహం గత 20 ఏళ్లుగా కొనసాగుతోందని, ఈ ప్రయాణంలో ఎన్నో ఆటుపోట్లు వచ్చినప్పటికీ తమ బంధం చెక్కుచెదరలేదని తెలిపారు. కవిత అంటే తనకు ఎంతో అభిమానమని, తామిద్దరం ఎప్పుడూ కలిసిమెలిసి ఉంటామని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ తమ స్నేహం ఇలాగే కొనసాగాలని అలేఖ్య ఆకాంక్షించారు.

# గచ్చిబౌలిలో కానిస్టేబుల్‌ను బానెట్ పై ఈడ్చుకెళ్లిన డ్రైవర్..

### నానక్ రామ్ గూడా వద్ద మరో కారును ఢీ కొట్టిన డ్రైవర్

### కారును ఆపకుండా పరారయ్యేందుకు ప్రయత్నం

హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. మద్యం మత్తులో ఉన్న ఒక యువకుడు బెంజ్ కారుతో రోడ్లపై భయాందోళనలు సృష్టించాడు. తొలుత నానక్‌రాంగూడ వద్ద ఒక కారును ఢీకొట్టి పారిపోతుండగా, ట్రిపుల్ ఐటీ జంక్షన్ వద్ద ట్రాఫిక్ కానిస్టేబుల్ నర్సింహులు అతడిని ఆపేందుకు ప్రయత్నించాడు. అయితే, ఆ యువకుడు కారు ఆపకుండా కానిస్టేబుల్‌ను ఢీకొట్టడంతో ఆయన కారు బానెట్‌పై పడిపోయారు. ఓపక్క బానెట్‌పై కానిస్టేబుల్ వేలాడుతున్నా, నిందితుడు అలాగే కారును దాదాపు 800 మీటర్ల వరకు అతివేగంగా తీసుకెళ్లాడు. ఈ దృశ్యాన్ని చూసిన తోటి వాహనదారులు కారును అడ్డుకోవడంతో కానిస్టేబుల్ ప్రాణాలతో బయటపడ్డారు. నిందితుడిని నార్సింగికి చెందిన తరుణ్ (24)గా గుర్తించారు. బ్రీత్ అనలైజర్ పరీక్షలో అతడు 160 ఎంజీ వరకు మద్యం సేవించినట్లు తేలింది. నిందితుడిపై హత్యాయత్నం కేసు నమోదు చేసిన పోలీసులు.. కారును స్వాధీనం చేసుకుని విచారణ జరుపుతున్నారు.

# ఎల్బీనగర్ ఫ్లైఓవర్‌పై కారు బీభత్సం.. డీసీఎంను ఢీకొట్టడంతో మంటలు

### మద్యం మత్తులో కారును అతివేగంగా నడిపిన యువకులు

### ముందు వెళుతున్న డీసీఎంను ఢీకొట్టి డివైడర్ ను తాకిన కారు



హైదరాబాద్‌లోని ఎల్బీనగర్ సాగర్ రింగ్ రోడ్డు ఫ్లైఓవర్ పై ఈ రోజు తెల్లవారుజామున ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. మద్యం మత్తులో ఉన్న కొందరు యువకులు మితిమీరిన వేగంతో కారును నడుపుతూ, అదుపుతప్పి ముందు వెళ్తున్న డీసీఎం వ్యాన్ ను ఢీకొట్టారు. ఈ ధాటికి కారు ఫ్లైఓవర్ డివైడర్‌ను తాకడంతో నిప్పురవ్వలు చెలరేగి కారు మొత్తం మంటల్లో చిక్కుకుంది. ప్రమాద తీవ్రతకు కారు ఇంజిన్ భాగంలో మంటలు వేగంగా వ్యాపించాయి. స్థానికులు వెంటనే అప్రమత్తమై అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. వారు ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసేలోపే కారు పూర్తిగా కాలిపోయింది. అదృష్టవశాత్తూ కారులోని యువకులు ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నప్పటికీ తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ ఘటనతో ఫ్లైఓవర్‌పై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. మద్యం మత్తులో కారును మితిమీరిన వేగంతో నడపడమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని ప్రాథమిక విచారణలో తేలింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వైకుంఠధామంలో నీటి సమస్యకు పరిష్కారం



**మేడ్చల్ మార్చ్ 02(పీపుల్స్ డైరీ):-** ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోని నూతనకల్ గ్రామంలో గత కొంతకాలం నుండి దోబీ ఘాట్ లో మరియు వైకుంఠధామంలో స్నానం గదులలో నీరు రాక నూతనకల్ గ్రామస్తులు చాలా ఇబ్బందులకు గురి కావడం జరిగింది. కొత్తగా కొలువుతీరిన మున్సిపల్ కౌన్సిలర్లు సద్ది సురేష్ రెడ్డి మరియు చిన్నోళ్ల భాస్కర్ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీదేవి సహాయ సహకారాలతో గ్రామస్తులకు ధోబి గట్ మరియు వైకుంఠధామం లోని స్నానం గదులను ప్రజలకు అందుబాటులో తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీదేవి మాట్లాడుతూ ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులు కల్పించుటకు ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల కౌన్సిలర్ల సహకారంతో సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల మాజీ కోఆప్షన్ నెంబర్ రుక్సానా యూనిస్ పాషా, మాజీ సర్పంచ్ కవిత జీవన్, మహేందర్ రెడ్డి, సుదర్శన్, అనీఫ్, భూషణం, దాస్, సురేష్, చారి, వీరస్వామి, రాజేందర్ రెడ్డి, సత్యనారాయణ, మరియు గ్రామ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# వాణ్యప్రానుల త్రాగు నీటి సౌకార్యం కోసం సోలార్ బోర్వెల్......

### అటవీశాఖ ఆఫీసర్స్ ఆద్వర్యంలో.....



**కోహెడ, మార్చ్ 2, (పీపుల్స్ డైరీ ) :**కోహెడ మండలం ఆరేపల్లి గ్రామ శివారులోని గుట్టలలో హుస్నాబాద్ రేంజ్ పరిధిలో శనిగరం సెక్షన్ శనిగరం బీట్ కంపార్ట్మెంట్ నెంబర్ 726 లో వన్యప్రాణుల తాగునీటి సౌకర్యార్థం సోలార్ బోర్వెల్ అటవీశాఖ డీఎఫ్ఓ . పద్మజ రాణి సిద్దిపేట ఎఫ్ ఆర్ ఓ సిద్ధార్థ రెడ్డి హుస్నాబాద్ శనిగరం డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ గోపాల్ రెడ్డి,బీట్ ఆఫీసర్ శ్రావణ్ రెడ్డి, ఉన్నతాధికారులకు ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు మరియు గ్రామ సర్పంచ్ చిట్యాల బాబు, రాజు మరియు ఉప సర్పంచ్ గొండ నర్సింగరావు, గ్రామస్తుల ఆధ్వర్యంలో బోరు వెయ్యడమైనది.

# 44 ఏళ్ల తర్వాత సొంతూరికి మాజీ మావోయిస్టు నేత మల్లోజుల

కుటుంబ సభ్యుల భావోద్వేగం

అనారోగ్యంతో ఉన్న అన్నను చూసేందుకు పోలీసుల అనుమతితో రాక

కుటుంబ సభ్యులను చూసి భావోద్వేగానికి లోనైన సోనూ దాదా



మావోయిస్టు కేంద్ర కమిటీ మాజీ సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ సోనూ దాదా 44 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత తన స్వస్థలమైన పెద్దపల్లిలో అడుగుపెట్టారు. ఆదివారం ఉదయం భార్యతో కలిసి ఇంటికి వచ్చిన ఆయన్ను చూసి కుటుంబ సభ్యులు భావోద్వేగానికి లోనయ్యారు. అన్న అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలిసి పోలీసుల అనుమతితో తన భార్య సిడాం విమలచంద్ర (తారక)తో కలిసి ఆయన పెద్దపల్లికి చేరుకున్నారు. ఇన్నేళ్ల తర్వాత ఇంటికి వచ్చిన సోదరుడు వేణుగోపాల్‌ను చూసి ఆయన అన్న ఆంజనేయులు కన్నీటిపర్యంతమయ్యారు. సోదరుడిని ఆలింగనం చేసుకుని భావోద్వేగానికి గురయ్యారు. అయితే, తన అన్న, వదినను తప్ప కుటుంబంలోని తన మేనల్లుళ్లు, మేనకోడళ్లు, ఇతర బంధువులను ఆయన గుర్తుపట్టలేకపోయారు. వారితో కాసేపు ముచ్చటించారు. అయితే, వెంట వచ్చిన మహారాష్ట్ర పోలీసులు తొందరపెట్టడంతో కుటుంబ సభ్యులతో భోజనం కూడా చేయకుండానే ఆయన మధ్యాహ్నం అక్కడి నుంచి వెనుదిరగాల్సి వచ్చింది.

# వారికి ఇష్టం లేకపోతే రంగులు చల్లొద్దు: సజ్జనార్

ఇతరులకు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తప్పవన్న సీపీ

రంజాన్ ప్రార్థనలకు ఆటంకం కలగకుండా చూడాలని ఆదేశాలు

బలవంతంగా రంగులు పూయడంపై నిషేధం



హైదరాబాద్‌లో హోలీ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, ఇతరులకు ఇబ్బంది కలిగించేలా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని నగర పోలీస్ కమిషనర్ వి.సి.సజ్జనార్ హెచ్చరించారు. సోమవారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన.. పండుగ నేపథ్యంలో నగరంలో పలు ఆంక్షలు విధించారు. ఎవరికైనా ఇష్టం లేకపోతే, లేని వారిపై బలవంతంగా రంగులు చల్లడం, పాదచారులు, వాహనాలపై రంగులు లేదా రంగు నీళ్లు చల్లడం నిషేధమని స్పష్టం చేశారు.ప్రస్తుతం రంజాన్ మాసం కొనసాగుతున్నందున ముస్లింల ప్రార్థనలకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు భద్రత ఏర్పాటు చేయాలని, పీస్ కమిటీలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. నగరవ్యాప్తంగా విజిబుల్ పోలీసింగ్, బ్లూ కోల్ట్స్, పెట్రోలింగ్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించే ఆకతాయిలపై షీ టీమ్స్ ప్రత్యేక నిఘా ఉంచుతాయని తెలిపారు.హోలీ వేడుకల్లో డీజేలకు అనుమతి లేదని, రసాయన రంగులకు బదులుగా సహజ రంగులు వాడాలని సీపీ సూచించారు. యువకులు రోడ్లపై గుంపులుగా తిరుగుతూ న్యూసెన్స్ చేస్తే వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. మంగళవారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో మద్యం దుకాణాలు, బార్లు, కల్లు కాంపౌండ్లు మూసివేయాలని ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై సిటీ పోలీస్ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని, ఎక్కడైనా సమస్య తలెత్తితే వెంటనే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# 19 ఏళ్లలో జెడ్పీటీసీ స్థాయి నుంచి ముఖ్యమంత్రిని అయ్యా: రేవంత్ రెడ్డి

రాజకీయాల్లో ఎప్పుడూ ప్రజా సమస్యల పైనే గళమెత్తానన్న ముఖ్యమంత్రి

రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయడమే లక్ష్యమని వ్యాఖ్య



తాను 19 ఏళ్లలో జెడ్పీటీసీ స్థాయి నుంచి ముఖ్యమంత్రిని అయ్యానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. వికారాబాద్ జిల్లా అనంతగిరి హిల్స్‌లో జరిగిన కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ, ఏపీసీసీ చీఫ్ షర్మిల తదితరులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, తాను రాజకీయాల్లో ఎప్పుడూ ప్రజా సమస్యలపై గళమెత్తానని అన్నారు. తన రాజకీయ జీవితంలో ఎప్పుడూ పైరవీలు చేయలేదని తెలిపారు. తన మీద అనేక కేసులు పెట్టారని, కోర్టుకు కూడా వెళ్లానని గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయడమే తమ లక్ష్యమని అన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త లక్ష్యం కూడా అదేనని అన్నారు. దేశం కోసం రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని వ్యాఖ్యానించారు. సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని, రాహుల్ గాంధీ అనేక సమస్యలపై పోరాటం చేశారని ముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, కేసీ వేణుగోపాల్,కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ, తెలంగాణ కాంగ్రెస్ నేతలతో రాహుల్ గాంధీ సమావేశం

- తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పీఏసీల సంయుక్త భేటీకి రాహుల్ గాంధీ
- డీసీసీ అధ్యక్షుల శిక్షణా శిబిరంలో పాల్గొని దిశానిర్దేశం
- తెలంగాణలో రెండు రాజ్యసభ స్థానాల ఎన్నికలపై ప్రధానంగా చర్చ
- అభ్యర్థుల ఎంపికపై కసరత్తు.. రేసులో పలువురు సీనియర్ నేతలు
- రెండు సీట్లు గెలుచుకోవడంపై ధీమాతో ఉన్న కాంగ్రెస్ అధిష్ఠానం



లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాహుల్ గాంధీ ఇవాళ తెలంగాణలో పర్యటించారు. తెలంగాణ, ఏపీ కాంగ్రెస్ పార్టీల రాజకీయ వ్యవహారాల కమిటీల (పీఏసీ) సంయుక్త సమావేశంలో ఆయన పాల్గొన్నారు. వికారాబాద్‌లోని ఎస్ఏపీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో ఈ సమావేశం జరిగింది. పార్టీ సంస్థాగత బలోపేతం, ముఖ్యంగా తెలంగాణలో జరగనున్న రాజ్యసభ ఎన్నికలపై ఈ పర్యటనలో ప్రధానంగా చర్చలు జరిగాయి. ఇవాళ ఉదయం ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో కలిసి శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న రాహుల్ గాంధీకి సీఎం రేవంత్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి సీఎం రేవంత్‌తో కలిసి ఆయన వికారాబాద్‌కు బయలుదేరారు. వికారాబాద్‌లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రాహుల్‌కు స్వాగతం పలికారు.పీఏసీ సమావేశం అనంతరం రాహుల్ గాంధీ అనంతగిరి హిల్స్‌లోని హరిత రిసార్ట్‌కు వెళ్లారు. అక్కడ తెలంగాణ, ఏపీకి చెందిన నూతన డీసీసీ అధ్యక్షుల కోసం ఏర్పాటు చేసిన 10 రోజుల శిక్షణా శిబిరం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసే లక్ష్యంతో ఈ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులను ఉద్దేశించి రాహుల్ ప్రసంగించి, పార్టీని బలోపేతం చేయడానికి సమర్థవంతంగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ పర్యటనలో భాగంగా తెలంగాణలో ఖాళీ అవుతున్న రెండు రాజ్యసభ స్థానాల ఎన్నికలపై రాహుల్ గాంధీ రాష్ట్ర నాయకత్వంతో చర్చించారు. ఈ నెల 16న ఎన్నికలు జరగనుండగా, నామినేషన్ల దాఖలుకు 5 చివరి తేదీ. కాంగ్రెస్ సీనియర్ నేతలు శ్యామ్ మోహన్ అనంతుల, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, వి. హనుమంతరావు, ప్రణాళికా సంఘం ఛైర్మన్ జి. చిన్నారెడ్డి, మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్, రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ ఎం. కోదండరెడ్డి తదితరులు రాజ్యసభ టికెట్లను ఆశిస్తున్నారు. ప్రస్తుతం సిట్టింగ్ సభ్యులుగా ఉన్న అభిషేక్ మను సింఘ్వీ, కేఆర్ సురేశ్ రెడ్డి పదవీకాలం ఏప్రిల్ 9తో ముగియనుంది. 119 మంది సభ్యులున్న అసెంబ్లీలో కాంగ్రెస్‌కు 66 మంది ఎమ్మెల్యేలు, మిత్రపక్షం సీపీఐకి ఒకరు, స్నేహపూర్వక పార్టీ ఎంఐఎంకు ఏడుగురు సభ్యుల మద్దతు ఉండటంతో రెండు స్థానాలనూ సునాయాసంగా గెలుచుకునే అవకాశం ఉంది. సింఘ్వీని మళ్లీ నామినేట్ చేసేందుకు కాంగ్రెస్ అధిష్ఠానం మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. అభ్యర్థులపై అధికారిక ప్రకటన ఈ నెల 4న వెలువడే అవకాశం ఉంది.

# హైదరాబాద్‌లో ఇరాన్ సుప్రీం లీడర్ పేరిట రోడ్డు..

- ఖమేనీ మృతితో వెలుగులోకి ఆసక్తికర చరిత్ర!
- ఇరాన్ సుప్రీం లీడర్ అలీ ఖమేనీ మృతితో చర్చనీయాంశమైన హైదరాబాద్‌లోని ఓ రోడ్డు
- బంజారాహిల్స్‌లోని ఈ రోడ్డుకు మొదటి సుప్రీం లీడర్ రుహోల్లా ఖొమైనీ పేరు
- కుతుబ్ షాహీల కాలం నుంచి ఇరాన్‌తో ఉన్న సంబంధాలకు గుర్తుగా ఈ నామకరణం
- ఇదే రోడ్డులో వున్న ఇరాన్ కాన్సులేట్ కార్యాలయం
- రుహోల్లా ఖొమైనీ పూర్వీకులు ఉత్తర ప్రదేశ్‌కు చెందినవారు కావడం విశేషం

ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ ఇటీవల అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్త దాడుల్లో మరణించడంతో ప్రపంచవ్యాప్తంగా కలకలం రేగింది. ఈ సంఘటన నేపథ్యంలో హైదరాబాద్ నగరానికి సంబంధించిన ఒక ఆసక్తికర విషయం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. భాగ్యనగరంలో ఇరాన్ అధినేత ఖమేనీ పేరుతో ఒక రోడ్డు ఉందన్న వార్త చాలామందిని ఆశ్చర్యపరిచింది. అయితే, ఆ రోడ్డుకు ప్రస్తుతం మరణించిన అలీ ఖమేనీ పేరు పెట్టలేదని, దాని వెనుక బలమైన చారిత్రక కారణాలు ఉన్నాయని స్పష్టమవుతోంది. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ రోడ్ నంబర్ 7నే అధికారికంగా 'ఇమామ్ ఖమేనీ రోడ్' అని పిలుస్తారు. జీవీకే మాల్ ఎదురుగా ఉన్న ఈ రహదారిలోనే ఇరాన్ కాన్సులేట్ జనరల్ కార్యాలయం కూడా ఉంది. అయితే, ఈ పేరు ఇరాన్ ఇస్లామిక్ రిపబ్లిక్ వ్యవస్థాపకుడు, మొదటి సుప్రీం లీడర్ అయిన గ్రాండ్ అయతొల్లా రుహోల్లా ముసావీ ఖొమైనీ జ్ఞాపకార్థం పెట్టారు. ఆయన మరణానంతరం అలీ ఖమేనీ ఇరాన్‌కు రెండవ సుప్రీం లీడర్‌గా బాధ్యతలు స్వీకరించారు. చారిత్రక బంధానికి గుర్తుగా.. హైదరాబాద్‌కు, ఇరాన్‌కు మధ్య కుతుబ్ షాహీల కాలం నుంచే బలమైన చారిత్రక, సాంస్కృతిక, వాణిజ్య సంబంధాలు ఉన్నాయి. ఆ దౌత్యపరమైన బంధానికి గౌరవ సూచకంగా, హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (ఎంసీహెచ్) ఉన్నప్పుడు ఈ రహదారికి ఇమామ్ రుహోల్లా ఖొమినీ పేరును పెట్టారు. హైదరాబాద్‌లో ఏర్పాటైన తొలి దౌత్య కార్యాలయాల్లో ఇరాన్ కాన్సులేట్ ఒకటి కావడం ఈ సంబంధాల లోతును తెలియజేస్తుంది. అంతేకాకుండా ఈ రహదారికి పేరు పెట్టడానికి కారణమైన ఇమామ్ రుహోల్లా ఖొమైనీకి భారత మూలాలు ఉండటం మరో ఆసక్తికరమైన అంశం. ఆయన తాత సయ్యద్ అహ్మద్ ముసావి 19వ శతాబ్దం ప్రారంభంలో ఉత్తర ప్రదేశ్‌లోని బారాబంకి జిల్లా కింతూరు గ్రామంలో జన్మించారు. ఆయన భారత్ నుంచి ఇరాన్‌కు వలస వెళ్లి అక్కడే స్థిరపడ్డారు. కాలక్రమంలో ఆయన వారసులు ఇరాన్‌లో అత్యంత శక్తిమంతమైన మత, రాజకీయ నేతలుగా ఎదిగారు. ప్రస్తుతం అలీ ఖమేనీ మరణంతో దశాబ్దాల నాటి ఈ చారిత్రక విషయం మరోసారి వార్తల్లో నిలిచింది.

# రాహుల్ జీ .. 2 లక్షల ఉద్యోగాలేవి?.. నిలదీసిన కవిత

- రాహుల్ గాంధీ తెలంగాణ పర్యటన వేళ కవిత ట్వీట్
- 2 లక్షల ఉద్యోగాల హామీ ఏమైందని సూటి ప్రశ్న
- హామీ ఇచ్చి రెండున్నరేళ్లు గడిచిందని విమర్శ
- ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్



తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఉద్దేశించి సోషల్ మీడియా వేదికగా పలు ప్రశ్నలు సంధించారు. డీసీసీ అధ్యక్షుల శిక్షణ కార్యక్రమం కోసం రాహుల్ గాంధీ తెలంగాణకు వస్తున్న సందర్భంగా, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీలను గుర్తుచేస్తూ ఆమె ట్వీట్ చేశారు. "రాహుల్ గాంధీ జీ.. దో లాక్ నౌకరీ దో" అంటూ విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్‌ను గెలిపిస్తే ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పటికే రెండున్నరేళ్లు గడిచిపోయిందని కవిత విమర్శించారు. "మీ హామీని నమ్మి శిక్ష అనుభవిస్తున్న మా నిరుద్యోగుల గోడు మీకు పట్టదా?" అని ఆమె రాహుల్‌ను సూటిగా ప్రశ్నించారు. పార్టీని గద్దెనెక్కించడానికి నిచ్చెనమెట్లుగా నిలిచిన యువత ఆశలను కాంగ్రెస్ చిదిమేసిందని ఆరోపించారు. ఉద్యోగాలు అడిగితే పోలీసులతో అణచివేస్తున్నారని ఆమె మండిపడ్డారు. యూత్ డిక్లరేషన్ బోగస్‌గా మారిందని, జాబ్ క్యాలెండర్ అడ్రస్ లేకుండా పోయిందని కవిత విమర్శించారు. కాంగ్రెస్ అంటేనే మోసం, వంచన అనే మాటను నిలబెట్టుకుందని ఆమె వ్యాఖ్యానించారు. తెలంగాణ పోరాటాల పురిటిగడ్డ అని గుర్తుచేసిన కవిత, ఇచ్చిన హామీని నిలబెట్టుకుని 2 లక్షల ఉద్యోగాల భర్తీ ప్రక్రియను వెంటనే అమలు చేయించాలని రాహుల్ గాంధీని డిమాండ్ చేశారు.

# ఇరానీ చాయ్ నుంచి చార్మినార్ దాకా... హైదరాబాద్‌పై ఇరాన్ చెరగని ముద్ర

- ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం వేళ తెరపైకి హైదరాబాద్ చారిత్రక బంధం
- నగర రూపశిల్పి సహా పాలకులు పర్షియా మూలాలు ఉన్నవారే
- చార్మినార్, ఇతర కట్టడాల్లో స్పష్టంగా కనిపించే పర్షియన్ వాస్తు శైలి
- ఇరానీ చాయ్, బిర్యానీ, తెలుగు భాషలోనూ ఇరాన్ సంస్కృతి ప్రభావం
- నగరంలో ఇరాన్ కాన్సులేట్, వ్యవస్థాపకుడు ఖమేనీ పేరుతో రోడ్డు



ఇజ్రాయెల్, అమెరికాతో ఇరాన్ యుద్ధ వాతావరణం నెలకొన్న నేపథ్యంలో హైదరాబాద్ వాసులు ఆ దేశంతో తమకున్న శతాబ్దాల అనుబంధాన్ని గుర్తుచేసుకుంటున్నారు. భాగ్యనగర రూపశిల్పి మొదలుకొని, నగరాన్ని నిర్మించిన పాలకులు కూడా నాటి పర్షియా (నేటి ఇరాన్) నుంచి వచ్చినవారే కావడంతో ఈ చారిత్రక బంధంపై మరోసారి ఆసక్తి నెలకొంది హైదరాబాద్ నగరాన్ని 1591లో నిర్మించిన మహమ్మద్ కులీకుతుబ్ షా కొలువులో ప్రధానిగా పనిచేసిన మీర్ మోమిన్ అస్త్రాబాదీ ఇరాన్‌కు చెందినవారే. ఆయన పర్యవేక్షణలోనే హైదరాబాద్ నగరం అద్భుతమైన కట్టడాలు, ఉద్యానవనాలతో రూపుదిద్దుకుంది. ఈ కారణంగానే గోల్కొండ కోట, చార్మినార్, కుతుబ్‌షాహీల సమాధుల వంటి అనేక వారసత్వ కట్టడాల్లో పర్షియన్ వాస్తు శైలి నేటికీ ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. కుతుబ్‌షాహీలు, ఆ తర్వాత పాలించిన నిజాంలు కూడా ఇరాన్ నుంచి వలస వచ్చినవారే. ఈ బంధం కేవలం కట్టడాలకే పరిమితం కాలేదు. మనం ఇష్టంగా తినే బిర్యానీ, హలీం, తాగే ఇరానీ చాయ్ వంటివి పర్షియా నుంచి వచ్చినవే. 20వ శతాబ్దంలో ఇక్కడికి వలస వచ్చిన ఇరానీయులు ఏర్పాటు చేసిన కేఫ్‌లు నగర సంస్కృతిలో భాగమయ్యాయి. దర్వాజ, ఖర్చు, దావత్ వంటి ఎన్నో పర్షియన్ పదాలు తెలుగు, ఉర్దూ భాషల్లో కలిసిపోయాయి. వర్తమానంలోనూ ఇరు ప్రాంతాల మధ్య సంబంధాలు కొనసాగుతున్నాయి. హైదరాబాద్ నుంచి ఔషధాలు ఎగుమతి అవుతుండగా, ఇరాన్ నుంచి కార్పెట్లు, డ్రైఫ్రూట్స్ దిగుమతి అవుతున్నాయి. ఈ స్నేహానికి గుర్తుగా పాతబస్తీలో 'ఇరానీ గల్లీ', బంజారాహిల్స్‌లోని ఇరాన్ కాన్సులేట్ ఉన్న రోడ్డుకు ఆ దేశ వ్యవస్థాపకుడు 'ఖమేనీ' పేరు పెట్టారు. తాజాగా ఇరాన్‌పై దాడులకు వ్యతిరేకంగా పాతనగరంలో నిరసన ర్యాలీ జరగడం ఈ అనుబంధాన్ని మరోసారి గుర్తుచేసింది.

# ప్రతి ఒక్కరూ సమాజ సేవకు ముందుకు రావాలి!

## డాక్టర్ అనితారెడ్డి



**మట్టెవాడ, మార్చి 2 (పీపుల్స్ డైరీ) :** రిటైర్డ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్స్ ట్రస్ట్ వారి సహకారంతో అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్, కేయూ పాలకమండలి సభ్యులు డాక్టర్ కె.అనితారెడ్డి ఆధ్వర్యంలో హన్మకొండ లష్కర్ బజారులోని అర్బన్ రెసిడెన్షియల్ అనాథ బాలుర ఆశ్రమంలో రూ.40 వేల విలువైన పెద్ద నీటి నిలువ సంప్ ను కట్టించారు. సోమవారం అందరి సమక్షంలో వాడుకకోసం సంప్ ప్రారంభించారు. ఈ సంద ర్భంగా డాక్టర్ అనితారెడ్డి మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అన్నారు. ప్రతి ఒక్కరూ సమాజ సేవకు ముందుకు రావాలన్నారు. పేద అనాథ పిల్లలు నీటి సౌకర్యం కోసం ఇబ్బంది పడుతుండడంతో మండు వేసవిలో పిల్లలు ఇంకా ఇబ్బంది పడతారని భావించి రిటైర్డ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్స్ ట్రస్ట్ వారిని సహకరించమని అడగగానే వారు ముందుకు వచ్చినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో కొన్ని సమస్యలు ఉన్నప్పుడు వీరిలా దాతలు తలా ఒక చేయి వేసి సమాజ సేవకు ముందుకు వస్తే పిల్లలకు మెరుగైన సౌకర్యాలు కల్పించవచ్చని అన్నారు. రిటైర్డ్ ఆఫీసర్లు అయినా అందరికి స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. అలాగే వీరికి అనురాగ్ సొసైటీ తరపున పరీక్ష పాడ్స్, పెన్నులు, స్టేషనరీ, స్టీల్ వాటర్ బాటిల్స్ అందచేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రెసిడెంట్ సిద్దార్థరెడ్డి, రమేష్, శ్యామ్ సుందర్, బాపిరెడ్డి, రఘోత్తమ్ రెడ్డి, కాంట్రాక్టర్ దేవేందర్ రావు, దీప, శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగాలి : సర్పంచ్ రాధిక శ్రీనివాస్

**గణపురం, మార్చి 02 (పీపుల్స్ డైరీ) :** గ్రామ అభివృద్దే లక్ష్యంగా వార్డు మెంబర్ లు పనిచేయాలని సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం గణపురం మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గ్రామ అభివృద్ధికి వార్డు మెంబర్లు సహకరించాలన్నారు. వార్డుల్లో ఏ సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే కలిసికట్టుగా అభివృద్ధి చేసుకుందామన్నారు. వేసవికాలంలో ప్రజలకు మంచినీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉమ్మల్ల విజేందర్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా నాగరాజు ఎన్నిక




**చిట్యాల, మార్చి 2 (పీపుల్స్ డైరీ) :** భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు మండలంలోని నవాబుపేట గ్రామ యూత్ కాంగ్రెస్ కమిటీని ఎన్నుకోవడం జరిగిందని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లకొండ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నవాబుపేట గ్రామ కమిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా తీగల నాగరాజు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎలగొండ చిరంజీవి గోల్కొండ నాగరాజు దూడపాక సురేష్ కట్ల మహేష్ కంచు శ్రీకాంత్ కంచర్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్ ఇల్లు దగ్ధం



**గోవిందరావుపేట, మార్చి 2 (పీపుల్స్ డైరీ) :** మండల పరిధిపసర నాగారం గ్రామపంచాయతీ అభ్యుదయ కాలనీకి చెందిన పారిశుద్ధ కార్మికుడు తిక్క రవికి చెందిన రేకుల ఇంట్లో ఆదివారం రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో ఇంట్లో వంట సామాగ్రి, బట్టలు, టీవీ ఫ్రిడ్జ్ బియ్యం పూర్తిగా దగ్ధమయ్యాయని సుమారు లక్ష రూపాయల నష్టం వాటిల్లిందని బాధితుడు రవి తెలియజేశారు, అగ్నికి ఆహుతైన తిక్క రవికి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించిబాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికుల సంఘం గరుగు ఐలయ్య, ఏనె సంపత్ సిబ్బంది ప్రభుత్వాన్ని కోరారు.

## బీసీ రిజర్వేషన్లపై పార్లమెంట్‌లో ప్రైవేట్ బిల్లు పెట్టాలి : వేముల మహేందర్



**మొగుళ్ళపల్లి, మార్చి 2 (పీపుల్స్ డైరీ) :** బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీకి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న పార్లమెంట్ లో బీసీ ప్రైవేట్ బిల్లును ప్రవేశపెట్టాలని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాల పల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ డిమాండ్. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లను పెంచుతూ రాష్ట్ర అసెంబ్లీలో చేసిన చట్టాన్ని పార్లమెంట్ లో ఆమోదించేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. జనాభా దామాషా ప్రకారం ఎవరి వాటా వారికి అనే రాహుల్ గాంధీ నినాదాన్ని తెలంగాణలో ఆచరణలో చూపాలని, రాష్ట్రాన్ని సామాజిక న్యాయానికి ఒక మోడల్ గా తీర్చిదిద్దాలని కోరారు. త్వరలో భర్తీ చేయబోయే రెండు రాజ్యసభ స్థానాల్లో ఒకటి బీసీకి, మరొకటి ఎస్సీ లేదా ఎస్టీకి కేటాయించాలన్నారు. జనాభా ప్రాతినిధ్యం కంటే ఎక్కువగా రాజకీయ పదవుల్లో ఉన్న ఆధిపత్య అగ్రకులాలకు మళ్లీ అవకాశం ఇవ్వకూడదని ఆయన స్పష్టం చేశారు.

## ప్రభుత్వమే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలి : ఎలుకటి రాజయ్య మాదిగ



**చిట్యాల, మార్చి2(పీపుల్స్ డైరీ) :** తెలంగాణ ప్రభుత్వమే అర్హులైన ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇండ్లను నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సాయం సరిపోకపోవడంతో కొంతమంది నిరుపేద లబ్ధిదారులు ఇండ్లను నిర్మించుకోవడం లేదని దాంతో వారికి ఇందిరమ్మ ఇల్లు వచ్చిన సంతోషం కూడా లేకుండా పోతుందని ఎమ్మార్పీఎస్ టీఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ అన్నారు. సోమవారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల కోసం ఇచ్చే ఐదు లక్షల రూపాయలకు మరో 10 లక్షల రూపాయలు అప్పు చేయవలసిన పరిస్థితి వస్తుందని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సాయం సరిపోక చాలామంది లబ్ధిదారులు మధ్యలోనే ఇండ్ల నిర్మాణాలు ఆపుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అధికారులు స్పందించి ఇందిరమ్మ ఇండ్లు వచ్చిన లబ్ధిదారులకు ప్రభుత్వమే సొంతంగా ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## భద్రాచల సీతారాముల కళ్యాణ కోటిగోటి తలంబ్రాలు

### జిల్లా కలెక్టర్, ఎస్పీలను ఆహ్వానించిన శ్రీ రామదాసు భక్తి మండలి





**గణపురం, మార్చి 02 (పీపుల్స్ డైరీ) :** గణపురం మండలంలోని చెల్పూర్ గ్రామంలో గత తొమ్మిది సంవత్సరాలుగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న భద్రాచల సీతారాముల కళ్యాణ కోటిగోటి తలంబ్రాల కార్యక్రమం ఈ పది వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా భూపాలపల్లి పట్టణంలోని సుభాష్ కాలనీ రామాలయంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ భూపాలపల్లి వారితో సంయుక్తంగా చెల్పూర్ గ్రామంలోని శ్రీరామదాసు భక్త మండలి, భూపాలపల్లి వారు ఈ శుక్రవారం సాయంత్రం సామూహిక వడ్లవలుపు రాముని పిలుపు కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఐఏఎస్, జిల్లా ఎస్పీ ఎస్ సంకీర్త్, డీఎస్పీ సంపత్ రావు, భూపాలపల్లి టౌన్ సిఐ నరేష్, ఎస్ఐ ఎం సాంబ మూర్తి, ఎమ్మార్వో శ్రీనివాస్, సింగరేణి జిఎంను, పుర ప్రముఖులను సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి కార్యక్రమానికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామదాసు భక్త మండలి వ్యవస్థాపక అధ్యక్షులు రామదాసు తిరుపతి, బజరంగ్దళ్ జిల్లా అధ్యక్షులు శ్యామ్ లాల్, జెన్కో హెచ్ఆర్ మధుసూదన్ రెడ్డి, సభ్యులు కేతం నరేష్, కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దోషులను అరెస్ట్ చేసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి



**మొగుళ్ళపల్లి, మార్చి 2(పీపుల్స్ డైరీ) :** నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో మృతి చెందిన పాప మౌనిక కుటుంబానికి 50 లక్షల ఎక్స్ గ్రేషియా ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మొగుళ్లపల్లి మండలం కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య మాట్లాడుతూ. నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో. ఫిబ్రవరి 18 న అగ్రకుల రెడ్ల రజక (చాకలి )కులస్తులపై మాదిగ మహిళపై దాడి చేయడం జరిగిందని అదే క్రమంలో రెండు నెలల పసిపాప (మౌనిక)ని కాలితో తన్ని చంపడం జరిగిన ఈ ఘోరమైన సంఘటనని నిరసిస్తూ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో పోల్ నిర్వహించడం జరిగిందన్నారు . సంఘటన దోషులపై మర్డర్ కేసు నమోదు చేసి అందరిని వెంటనే అరెస్టు చేయాలని, కోరారు. చనిపోయిన 2 నెలల మౌనిక కుటుంబానికి 50 లక్షల ఎక్స్ గ్రేషియా కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా ప్రభుత్వమే చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం చిట్యాల మండల అధ్యక్షులు జన్నే యుగేందర్ మొగుళ్లపల్లి ఏ వై ఎస్ మండల ఉపాధ్యక్షులు బొచ్చు నరసయ్య, ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి రేణికుంట్ల సంపత్ మాదిగ, నాయకులు ఎల్లారెడ్డి పల్లె మాజీ సర్పంచ్ ప్రభాకర్, జీడి సంప త్ మాదిగ, తరులు పాల్గొన్నారు.

## వసతి గృహాల్లో విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం




**మొగుళ్ళపల్లి, మార్చి 2 (పీపుల్స్ డైరీ) :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ నాగరాణి ఆధ్వర్యంలో ఎస్సీ బాయ్స్, ఎస్సీ గర్ల్స్ వసతి గృహాలతో పాటు జడ్పీ హై స్కూల్ లో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో. విద్యార్థిని విద్యార్థులను పరీక్షించి సమస్యలున్నవారికి ఉచిత మందులు పంపిం చేసినారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ నాగరాణి మాట్లాడుతూ. పిల్లలు పరిశుభ్రత పాటించాలని ,భోజనం చేసే ముందు చేతులు శుభ్రంగా కడుకోవాలని ,వేడివేడి ఆహార పదార్థాలు తినాలని, బయట తిను బండరాలు తినకూడదని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ సంధ్య, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజేంద్రప్రసాద్, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు భాగ్యశ్రీ, హెల్త్ అసిస్టెంట్ బిక్షపతి ,హాస్టల్ వార్డెన్ శ్రీనివాస్ , అరుణ , ఏఎన్ఎం శ్రీలత ,ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 14 మందికి జరిమాన

**మట్టెవాడ, మార్చి 02 (పీపుల్స్ డైరీ):** వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 14 మందిని కోర్టులో హాజరు పరచగా వరంగల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీమతి నిధి రాజ్ రూ.17,900 జరిమానా విధించినట్లు వరంగల్ ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కోడూరి సుజాత తెలిపారు. అదేవిధంగా లైసెన్స్ లేకుండా వాహనం నడిపి పట్టుబడ్డ ఒక వాహన దారుడికి రూ.500 జరిమానా విధించినట్లు సీఐ సుజాత వెల్లడించారు.

## బాధిత కుటుంబానికి సదయ్య పరామర్శ



**మొగుళ్ళపల్లి, మార్చి 2 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రానికి చెందిన లడే నానయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి. పర్లపల్లి గ్రామ సర్పంచ్ జోరుక సదయ్య, లాడే నాన్నయ్య చిత్రపటానికి పూలమాలవేసి నానయ్య ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులు అర్పించిన అనంతరం బాధిత కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. ఆయన వెంట చిట్యాల ఏఎంసీ మాజీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్, టిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు దేవునూరి కుమార్, మొగుళ్లపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి రాజేందర్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గేయ పరిమళాలు అంకితం పొందిన సంజీవ్



**చిట్యాల, మార్చి 2 (పీపుల్స్ డైరీ) :** తెలుగు సినిమా గేయాలు సమాజానికి ఎలా ఉపయోగ పడుతాయి అనే కోణంలో మండలంలోని చల్లగరిగ గ్రామానికి చెందిన డాక్టర్ నోముల రాజు సంపాదకత్వంలో వచ్చిన గేయ పరిమళాలు అనే పుస్తకం ఫిబ్రవరి 28 శనివారం రోజున జానపద గిరిజన విజ్ఞాన పీఠం సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విద్యాలయం వరంగల్ లో ఆవిష్కరించడం జరిగింది. ఈ పుస్తకాన్ని జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం కేంద్రంలోని తిరుమల స్టూడియో అధినేత మాచర్ల సంజీవ్ అంకితం పొందడం జరిగింది. ఈ పుస్తకంలోని రచయితలందరూ డిగ్రీ పీజీ చదివే నేటి విద్యార్థుల చేత రాయించడం ఒక విశేషం అయితే మరొక్క గొప్ప విశేషం ఏంటంటే ఒక యూనివర్సిటీ స్థాయిలో వచ్చిన ఈ పుస్తకం ఫోటోగ్రాఫర్ కు అంకితం ఇవ్వడం అనేది ఒక గొప్ప అరుదైన గౌరవం ఇది వారి మధ్య గల గురు శిష్య బాంధవ్యానికి ప్రతీక మానవీయ విలువలకు సూచికగా చెప్పుకోవచ్చు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సినిమా గేయ రచయిత మౌన శ్రీ మల్లిక్ అతిథులుగ ఆచార్య పతంగి వెంకటేశ్వర్ కవి రచయిత గోవిందం లక్ష్మి నరసయ్య అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫలితాల జాప్యం వెనక

# మర్మమేంటి.?

## అధికారులపై రాజకీయ ఒత్తిడేనా..!



**చిట్యాల, మార్చి 2 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలోని ఆదర్శ మోడల్ పాఠశాల బాలికల హాస్టల్లో ఖాళీగా ఉన్న ఒక హెడ్ కుక్ పోస్టును భర్తీ చేయాలని గత సంవత్సరం డిసెంబర్ 18న పీపుల్స్ డైరీ తెలుగు దినపత్రికలో హెడ్ కుక్ పోస్టు భర్తీ మరిచిన అధికారులు భర్తీ ఆలస్యం వెనుక ఏమైనా మతలబు ఉందా..? అనే వార్త కథనం ప్రచురించబడింది. దీనికి స్పందించిన జిల్లా మండల అధికారులు హెడ్ కుక్ పోస్ట్ భర్తీ కోసం అదే నెలలో అనగా డిసెంబర్ 22న సోమవారం మండలంలోని త్రిసభ్య కమిటీ ఆధ్వర్యంలో దరఖాస్తు చేసిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. అదేవిధంగా అభ్యర్థులకు వంటలు చేయడం తదితర విషయాలపై ప్రాక్టికల్ గా కూడా పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థులు మాట్లాడుతూ ప్రతిభ ఆధారంగా మాత్రమే ఎంపిక చేయాలని ఎటువంటి రెకమండేషన్ లెటర్స్ ను అధికారులు పట్టించుకోకుండా పారదర్శకంగా ఎంపిక చేయాలని వారు కోరారు. ఇదే క్రమంలో దరఖాస్తు చేసిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి దాదాపు మూడు నెలలు కావస్తున్న ఎంపిక కాబడిన హెడ్ కుక్ పేరును ప్రకటించడానికి అధికారులు జ్యాపం చేస్తున్నారని ఇంటర్వ్యూల ఆధారంగా ఎంపిక కాబడిన అభ్యర్థి పేరును ప్రకటించడానికి దాదాపు మూడు నెలల సమయం గడువు తీసుకోవడం వెనుక అధికారుల మీద ఒత్తిడి కారణంతోనే ఈ విధంగా జాప్యం చేస్తున్నారా అనే కోణంలో దరఖాస్తుదారులు విమర్శనాత్మక ఆరోపణలు చేస్తున్నారు. ఇంటర్వ్యూలో అధిక మార్కులు పొందిన అర్హులను కాదని అనర్హులను ఎంపిక చేస్తే ఆందోళనలు తప్పవని అభ్యర్థులు తీవ్రంగా హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే ఈ హెడ్ కుక్ పోస్ట్ కోసం రాజకీయంగా పైరవీలు జరుగుతున్నాయి. రాజకీయ ఒత్తిడి కారణంగానే అధికారులు ఇంటర్వ్యూలు చేసిన అర్హుల పేర్లను ప్రకటించడానికి జాప్యం చేస్తూ భయపడున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ అకాడమిక్ ఇయర్ పూర్తి అయినాక ఫలితాలు ప్రకటించి ఏం లాభమని రాజకీయ పైరవీలు ప్రక్కన పెట్టి ఇంటర్వ్యూలో అధిక మార్కులు పొందిన వారికి హెడ్ కుక్ పోస్టును కేటాయించాలని దరఖాస్తు అభ్యర్థులు కోరుతున్నారు.

# రైతు భరోసా కోసం ఎదురుచూపులు...

**రైతన్నలు అప్పుల పాలై సాగిస్తున్న వ్యవసాయం**
**సకాలంలో అందించకుంటే ఎలా...?రైతు భరోసా జమలో తీవ్ర ఆలస్యం**
**సీజన్ ముగింపు దశలోనూ రైతు భరోసా అందని వైనం**
**పంట పొలాల్లో చెమటలు.. బ్యాంకు ఖాతాల్లో ఖాళీ సంఖ్యలు**
**బీఆరఎస్ హయాంలో సమయపాలన... ఇప్పుడు ఆలస్యం ఎందుకు?**



కె.చంద్రశేఖర్ రావు జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో రైతు సమన్వయ కమిటీ సమావేశంలో ప్రకటించిన రైతు భరోసా (రైతుబంధు) పథకం దేశంలోనే మొట్టమొదటి రైతు పెట్టుబడి సాయం పథకంగా చరిత్రలో

**గణపురం, పీపుల్స్ డైరీ :** యాసంగి సీజన్ మొదలై రెండు నెలలు గడుస్తున్నా.. రైతులకు రైతు భరోసా అందడం లేదు. మున్సిపల్ ఎన్నికలు ముగియగానే రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు వేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. కానీ ఇప్పటి వరకు రైతు భరోసా జమ కాలేదు. జిల్లాలో రైతులు అప్పులు తెచ్చుకొని వరి నాట్లు వేశారు. ప్రభుత్వం అందించే రైతు భరోసా కోసం ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రైతు భరోసా పథకంలో ఏటా ఎకరానికి రూ.15వేలు ఇస్తామని ఆరు గ్యారెంటీల్లో హామీ ఇచ్చారు. కానీ అది అమలు కావడం లేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏటా రూ.10వేలు పంట కాలానికి అనుగుణంగా వానకాలం, యాసంగి పంటకు ఎకరాకు రూ.5వేల చొప్పున అందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయకుండా, ఏటా ఎకరానికి రూ.12వేలు ఇస్తోంది. అది కూడా ఈ యాసంగి సీజన్లో ఆలస్యం అయింది. ఈ సీజను ఎకరానికి రైతు భరోసాగా వచ్చే రూ.6వేల కోసం అన్న దాతలు ఎదురుచూస్తున్నారు. వెంటనే ప్రభుత్వం రైతు భరోసా అందించాలని జిల్లా రైతులు కోరుతున్నారు.

## రైతుబంధు పథకం నేపథ్యం

తెలంగాణలో 2018 ఫిబ్రవరి 25న మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో రైతు సమన్వయ కమిటీ సమావేశంలో ప్రకటించిన రైతు భరోసా (రైతుబంధు) పథకం దేశంలోనే మొట్టమొదటి రైతు పెట్టుబడి సాయం పథకంగా చరిత్రలో నిలిచింది. 2018-19 ఖరీఫ్ సీజన్ నుంచి అమలులోకి వచ్చిన ఈ పథకం, వ్యవసాయ ఉత్పాదకతను పెంచడానికి, రైతులను ఋణ చక్రం నుంచి తప్పించడానికి రూపొందించబడింది. ప్రారంభంలో ప్రతి సీజన్‌కు ఎకరానికి రూ.4,000 సాయం అందించి, తర్వాత రూ.5,000కి పెంచారు. రాష్ట్రవ్యాప్తంగా 58 లక్షల మంది రైతులకు ప్రయోజనం చేకూర్చేందుకు 2018-19 ఆర్థిక సంవత్సరానికి రూ.12,000 కోట్ల బడ్జెట్ కేటాయించారు. బీఆర్ఎస్ హయాంలో ఖరీఫ్, రబీ సీజన్లకు సమయానికి, ఎటువంటి ఆలస్యం లేకుండా నిధులు రైతుల ఖాతాల్లో జమ చేసి రైతుల భరోసాను కాపాడారు. ఎరువులు, పురుగు మందులు, శ్రామికుల కూలీలు వంటి ప్రారంభ పెట్టుబడుల కోసం ఈ సాయం రైతులకు ఆదరంగా నిలిచింది. చిన్న, సన్నకారు రైతులకు (90% లబ్ధిదారులు) మరింత ప్రాధాన్యత ఇచ్చి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసిన ఈ పథకం రాష్ట్ర రైతులకు ఆశాదీపంగా మారింది. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు భరోసా (రైతుబంధు) పథకంపై అనిశ్చితి నెలకొని, నిధుల విడుదలలో ఆలస్యం జరుగుతోంది. ఎన్నికల్లో 'రైతు భరోసా (రైతుబంధు) కొనసాగిస్తాం, మెరుగుపరుస్తాం' అని హామీలు చేసి, సమయానికి పంపిణీ జరగకపోవడంతో రైతుల్లో తీవ్ర అసంతృప్తి పెరుగుతుంది.

## ఎన్నికల హామీలు.. ప్రస్తుత ఆలస్యం

ఎన్నికల సమయంలో 'రైతు భరోసా కొనసాగిస్తామి, మరింత మెరుగుపరుస్తామి' అని ఘనప్రతిపత్తితో హామీలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు వాటిని పూర్తిగా మర్చిపోయింది. బీఆర్ఎస్ హయాంలో ప్రతి సీజన్‌కు సమయానికి ఎకరానికి రూ.5,000 పెట్టుబడి సాయం వెంటనే రైతుల ఖాతాల్లో జమ అయ్యేదని, ప్రస్తుత ప్రభుత్వం ఆలస్యం చేయడంతో రైతులు ఆందోళనలో మునిగిపోయారు.



# విద్యార్థులు బాగా చదివి మంచి ర్యాంకులు సాధించాలి

**సర్పంచ్లు కట్కూరి రాధిక శ్రీనివాస్, ఎలుకపెల్లి రమేష్**

**గణపురం, మార్చి 2 (పీపుల్స్ డైరీ) :** పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థిని విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించాలని గణపురం సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్, అప్పయ్యపల్లి సర్పంచ్ ఎలుకపెల్లి రమేష్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జడ్పీ ఎస్ ఎస్ పాఠశాలలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేసు సతీష్ అధ్యక్షతన 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్. పరీక్ష సామాగ్రి అందించారు. వారు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు సందర్భంగా విద్యార్థులు ఒక గోల్‌తో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. గత ఐదు సంవత్సరాలుగా ప్యాడ్ లు అందిస్తున్న మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ ను ఉపాధ్యాయ బృందం శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తిక్క సంపత్, ఉపసర్పంచ్ ఓరుగంటి కృష్ణ, అంబేద్కర్ సంఘ వ్యవస్థాపక సభ్యులు కట్ల శంకరయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఆరుముళ్ళ ఎల్లస్వామి, దూడపాక దుర్గయ్య, దూడపాక శ్రీనివాస్, సిలువేరు ఉదయాకర్, ఉపాధ్యాయులు సరిత, రమేష్, రాంబాబు, రమేష్, సంఘ నాయకులు కొంపెల్లి సాంబయ్య, పెండేలా తిరుపతి, శివ పాల్గొన్నారు.

# కేజీబీవీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**4న 'ఛలో భూపాలపల్లి' కరపత్రాలను ఆవిష్కరణ - డీటీఎఫ్ మండల అధ్యక్షుడు రాంబాబు**



**గణపురం, మార్చి 02 (పీపుల్స్ డైరీ) :** కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, సిబ్బంది ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డెమోక్రాటిక్ టీచర్స్ ఫెడరేషన్ మండల అధ్యక్షుడు రాంబాబు డిమాండ్ చేశారు. ఈ నెల 4న నిర్వహించ తలపెట్టిన 'ఛలో భూపాలపల్లి' కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను మండల కేంద్రంలోని కేజీబీవీలో సోమవారం ఉపాధ్యాయులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ.. నిరుపేద విద్యార్థినులకు నాణ్యమైన విద్యను అందిస్తున్న కేజీబీవీలు నేడు సమస్యల వలయంలో చిక్కుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమాన పనికి సమాన వేతనం అమలు కాకపోవడం, చాలీచాలని జీతాలతో వెట్టిచాకిరీ చేయించుకోవడం సరికాదన్నారు. గతంలో 28 రోజుల సమ్మె సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలు నేటికీ అమలుకు నోచుకోలేదని విమర్శించారు. సమ్మె కాలపు వేతనాలు, 20 శాతం వేతన పెంపు, కనీస టైమ్ స్కేల్ అమలు, ప్రమాద బీమా వంటి డిమాండ్లను తక్షణమే నెరవేర్చాలని కోరారు. మార్చి 4వ తేదీ బుధవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం సమీపంలో నిర్వహించే ధర్నాలో జిల్లాలోని కేజీబీవీ బోధన, బోధనేతర సిబ్బంది అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# కేజీబీవీలో జిల్లా ప్యానెల్ తనిఖీలు

**నల్లబెల్లి, మార్చి 2 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో జిల్లా ప్యానెల్ ఇన్‌స్పెక్షన్ బృందం సోమవారం తనిఖీలు నిర్వహించింది. నోడల్ అధికారి గాయపు లింగారెడ్డి నేతృత్వంలోని టీం--2 బృందం పాఠశాలను సందర్శించి తరగతి గదుల్లో ఉపాధ్యాయినుల బోధన తీరును పరిశీలించింది. విద్యార్థుల హాజరు, పాఠ్య ప్రణాళిక అమలు, బోధన పద్ధతులపై అధికారులు సమగ్రంగా పరిశీలించారు. ముఖ్యంగా పదో తరగతి, ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఉత్తమ ఫలితాల సాధనకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు. లెర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ కార్యక్రమం, నిరంతర సమగ్ర మూల్యాంకన విధానం అమలు తీరును కూడా పరిశీలించారు. రోజువారీ రిజిస్టర్లు, అకడమిక్ రికార్డులు, విద్యార్థుల ప్రగతి నివేదికలను క్షుణ్ణంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా సమన్వయంతో పని చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.



# అంగన్వాడీలో అన్నప్రాసన, సీమంతం



**మొగుళ్ళపల్లి, మార్చి 2 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని రంగాపూర్, మొగుళ్ళపల్లి గ్రామాలలోని అంగన్వాడి సెంటర్లలో చిన్నారులకు అన్నప్రాసనతో పాటు గర్భిణీ స్త్రీలకు సీమంతం ఐసిడిఎస్ సూపర్వైజర్ రజిత ఆధ్వర్యంలో నిర్వహించారు. సర్పంచ్ రేసు మమత,చాట్ల విజయ రవీందర్,లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. రంగాపురం ఆరోగ్య లక్ష్మి కమిటీ చైర్ పర్సన్ రేస్ మమత,కమిటీ సభ్యులుగా ఉపసర్పంచ్ అచ్చ శ్రీనివాస్, ఆరోగ్యలక్ష్మి కమిటీ మెంబర్స్‌ని ఎన్నుకొ ని మీటింగ్ నిర్వహించారు. అంగన్వాడి కేంద్రంలో సర్పంచులు మాట్లాడుతూ. గర్భిణీ, బాలింతలకు మూడు నుండి ఆరు సంవత్స రాల పిల్లలకు అందించే ఒకపూట భోజనం, ఈ ఆరోగ్య లక్ష్మి కమిటీ 15 జనవరి 2015 న తెలంగాణ గవర్నమెంట్ ప్రారంభించారు. అప్పటినుండి అన్ని అంగన్వాడి కేంద్రాల్లో ఆరోగ్య లక్ష్మి కమిటీని ఎన్నుకోవడం. ప్రతినెల మీటింగ్ నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఇద్దరూ గర్భిణీలకు శ్రీమంతాలు, 6 నెలలు నిండిన పాపకు అన్నప్రాసన కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం లో పంచాయతీ సెక్రటరీ, ఎంఎల్‌ఎచ్పి డాక్టర్, ఎ ఎన్ మ్, రిటైర్డ్ ఉద్యోగి, అంగన్వాడీ టీచర్స్ ధనలక్ష్మి, కృష్ణవేణి, అశ్విని, రాధ, ఆశా వర్కర్, అంగన్వాడి ఆయా గర్భిణీ మహిళలు, బాలింతలు, తల్లులు, వివో సభ్యులు, మహిళలు పిల్లలు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వరాలయంలో అన్నదానం..

**మట్టెవాడ, మార్చి 02 (పీపుల్స్ డైరీ):** వరంగల్ బట్టల బజారులోని బాలానగర శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఫిబ్రవరి 24వ తేదీ నుంచి మార్చి 1వ తేదీ వరకు జరిగిన బ్రహ్మోత్సవాలు వైభవంగా ముగిసిన సందర్భంగా సోమవారం మధ్యాహ్నం ఒంటిగంట నుంచి దేవాలయ ఆవరణలో అన్నదానం నిర్వహించినట్లు శ్రీవారి ఉత్సవ సేవా సమితి అధ్యక్షుడు గందె గోవిందరాజులు తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని 28వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి గందె కల్పన నవీన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి కార్యదర్శి గుముడవెల్లి సత్యనారాయణ, కోశాధికారి రవ్వ కృష్ణమూర్తి, సభ్యులు గందె నవీన్, అశోక్, నూక సందీప్, పాలారపు కృష్ణమూర్తి, రేపాల




సురేష్, జూలూరి పెద్ద పున్నారావు, జూలూరి కిరణ్, బెలిదే వెంకటేశ్వర్లు, అకినెపల్లి మల్లికార్జున్, ఉప్పల మల్లికార్జున్, ఆలయంలోని మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కరాటేలో శ్రీ నారాయణ విద్యార్థుల విజయం

**5 గోల్డ్, 6 సిల్వర్, 2 బ్రౌన్ మెడల్స్ సాధించిన విద్యార్థులు**



**గణపురం, మార్చి 02 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలోని శ్రీ నారాయణ హై స్కూల్ విద్యార్థులు మేడారంలో నిర్వహించిన 8వ స్టేట్ లెవెల్ షోటోకెన్ కరాటే ఛాంపియన్‌షిప్ --2026లో అత్యంత ప్రతిభ చూపిస్తూ 5 గోల్డ్, 6 సిల్వర్, 2 బ్రౌన్ మెడల్స్ సాధించారు. ఈ మేరకు సోమవారం విజేతలను గణపురం ఎస్ఐ అశోక్ అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ రవి విద్యార్థుల కృషి, శ్రద్ధను ప్రశంసించారు. విద్యార్థుల విజయానికి కరాటే మాస్టర్ కుమార్ సర్ చేసిన శిక్షణ ముఖ్యపాత్ర వహించింది. ఇదే సమయంలో, పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్లో విద్యార్థులు రూపొందించిన మోడల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు సృజనాత్మకతను ప్రదర్శిస్తూ హోలీ వేడుకలను ఆనందంగా జరిపారు. పాఠశాల విజేతలను ఉత్సాహపూరితంగా అభినందించారు. ఈ విజయాలు పాఠశాల విద్యార్థుల కృషి, సామర్థ్యం, సృజనాత్మకతను ప్రతిబింబిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పోతగంటి శశిధర చారి, ప్రిన్సిపాల్ స్వప్న చారి, వ్యాయామ ఉపాధ్యాయులు కార్తీక్, రాజేందర్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అవినీతికి పాల్పడుతున్న వివోఏను తొలగించాలి

**అక్రమంగా మా దగ్గర వసూలు చేసిన డబ్బులు ఇప్పించాలి**
**బదిలీ చేసిననిజాయితీ సీసీని మా మండలానికే పంపించాలి**
**ఒక లక్షకు 1000 చొప్పున సంఘానికి 15వేలు ఇస్తేనే లోన్ సాంక్షన్ చేస్తా...!**
**సిసి రమణాదేవి ఉంటేనే న్యాయం జరుగుతుంది...**
**వివోఏ వసూలు చేసిన మొత్తం డబ్బులు మాకు ఇప్పించాలి...**
**ప్రజావాణిలో కలెక్టర్కు ఫిర్యాదు చేసిన మహిళా సంఘం నాయకులు**

**భూపాలపల్లి, మార్చి 02 (పీపుల్స్ డైరీ) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల గ్రామంలోని గాంధీ వివోలోని మహిళ సంఘాం మహిళల పై వేధింపులకు గురిచేస్తున్న వివోఏపై సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్, డిఆర్ డిడివోకు మహిళా సంఘం నాయకులు ఫిర్యాదు చేశారు. గాంధీ వివో లోని వివో ఏ కట్కూరి రమా మహిళ సంఘాలకు బ్యాంకు లోనూ ఇప్పించకుండా సంవత్సరకాలంగా వివో ఏ ఇంటి చుట్టూ తిప్పుకుంటూ లోన్ ఇప్పిస్తే ఒక లక్షకు 1,000 చొప్పున సంఘానికి 15000 రూపాయలు ముందు ఆమె చేతిలో పెడితేనే లోన్ ఇప్పిస్తూ పేద మహిళల మీద డబ్బులు వసూళ్ళు చేస్తూ, ఇదేమిటని అడిగిన మహిళలను వివోఏ, ఆమె భర్త భూతులు తిడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేద ఎస్సి మహిళలమైన మాకు ప్రభుత్వ పథకాలు ఏవీ మా దరికి చేరకుండా వివోఏ రమా, వివో అధ్యక్షురాలు ఇద్దరు కుమ్మక్కై మాకు రావాల్సిన లోన్ లు వారిద్దరే తీసుకుంటూ అప్పులు కట్టకుండా మా వివోనీ నష్ట పరుస్తున్నారు. వారి తప్పుడు పనులను నిలదీస్తే మమ్మల్ని ఆమె భర్త నానా భూతులు తిడుతున్నారు. లోన్ కోసం వివోఏ దగ్గరికి వెళ్తే నా ఇంట్ల మీరేమైనా ముల్లెలు దాచిల్ల అంటూ రోడ్డు మీద మా బుక్కులు, మా ఫోటోలు చింపి మమ్మల్ని అవమాన పరిచిందని మహిళలు కలెక్టర్ దగ్గర విలపించారు. ఇటువంటి ఎన్నో అక్రమాలకు పాల్పడుతున్న వివోఏ రమానీ నిలదీసి మా సంఘాల మహిళలకు అవగాహన కల్పిస్తున్నందుకే కొత్తగా వచ్చిన సిసి రమణదేవి పై పనికి మాలిన ఆరోపణలు చేసి సిసినీ మా మండలం నుండి బదిలీ చేపించారు. కానీ సిసి వచ్చిన 4 నెలల్లో మేము చాలా విషయాలు



తెలుసుకున్నాము సిసి రమణాదేవి ఉంటేనే మా పేద మహిళలకు న్యాయం జరుగుతుందని కావున సిసి నీ తిరిగి మాకు పంపించాలని వేడుకున్నారు. అంతేకాకుండా ఇటు వంటి అక్రమాలకు పాల్పడుతు న్న, వివోఏ పై జిల్లా అధికారులు చర్యలు తీసుకొని వివోఏ రమా మా సంఘాల దగ్గర వసూళ్లు చేసిన మొత్తం డబ్బులు మావి మాకు ఇప్పించి, వివోఏ రమా నీ తొలగించి మాకు కొత్త వివోఏ నీ నియమించాలని మహిళా సంఘా లు వేడుకున్నాయి. ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన వారిలో గాంధీ వివో మహిళా సంఘాల సభ్యులు వేల్పుల లక్ష్మి, వార్డ్ మెంబర్ బండ కవిత, గుర్రపు కవిత, గుర్రపు సమ్మక్క, గురుకుంట్ల స్రవంతి, మైదం సరోజన, సరిగమ్ముల అంజలి, గుర్రపు వనిత, సిలివేరు సమ్మక్క, గుర్రపు పోషమ్మ, మైదం సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# ఖబురస్తాన్ దారిని కొనసాగించాలి

**మదీనా జామా మసీదు సభ్యుల డిమాండ్**



**భూపాలపల్లి, మార్చి 02 (పీపుల్స్ డైరీ) :** గణపురం మండలంలోని చెల్పూర్ గ్రామ పరిధిలోని ఖబురస్తాన్‌కు వెళ్లే దారిని యథావిధిగా కొనసాగించాలని మదీనా జామా మసీదు సభ్యులు డిమాండ్ చేశారు. సోమవారం మసీదులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గ్రామ శివారు సర్వే నం. 886/2లో వక్ఫ్ బోర్డు గెజిట్ ప్రకారం ఆనాడు 1-25 గుంటల ఖబురస్తాన్ భూమి తమకు కేటాయించి ఉందని అన్నారు. అట్టి భూమి తమ తాత, ముత్తాతల కాలం నుండి ఆ భూమిలో సమాధులు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఖబురస్తాన్‌కు రైస్ మిల్లుకు వెళ్లే దారి నుండి సుమారు 10 మీటర్ల దూరంలో 12 ఫీట్ల వెడల్పుతో దారి ఉందని వివరించారు. అయితే ఇటీవల భూమితో సంబంధం లేని కొందరు వ్యక్తులు అక్రమంగా ఖబురస్తాన్‌కు వెళ్లే దారిని మూసివేసి గోడ నిర్మాణం చేపడుతున్నారని ఆరోపించారు. దీంతో తమ పెద్దల సమాధుల వద్దకు వెళ్లడానికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని స్థానిక సర్పంచ్ కావాటి రజిత రవీందర్, స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి దారిని మూసివేసిన వారిపై చర్యలు తీసుకుని, పూర్వీకుల కాలం నుండి ఉన్న దారిని అలాగే కొనసాగించేలా చూడాలని కోరారు. ఈ సమావేశంలో మసీదు గ్రామ కమిటీ అధ్యక్షులు ఇమామ్, ఆయుబ్ ఖాన్, షఫీ, అక్బర్, అమ్జద్, ఖాదర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# కొమ్మ కొమ్మకో సన్నాయి...



**పీపుల్స్ డైరీ, గణపురం :**

హోలి పండుగ వస్తుందంటే చాలు అందరికి గుర్తుకు వచ్చేది మోదుగుపూల అందాలు. వ్యవసాయ క్షేత్రాల్లో.. అడవుల తో పాటు రహదారులకు ఇరువైపులా ఉన్న మోదుగుపూల అందాలను చూసి ప్రకృతి ప్రేమికులు మైమరచిపోతున్నారు. ప్రస్తుత పోటి ప్రపంచంలో జీవన విధానం కంప్యూటర్‌తో పోటి పడుతున్న త రుణంలో ప్రకృతి అందాలను అస్వాదించేందుకు వీలు లేకుండా పోయింది. యాంత్రిక జీవానానికి అలవాటు పడిన ప్రజల మనస్సులను అహ్లాదపరిచే గుణం కేవలం ప్రకృతికే ఉం దని చెప్పవచ్చు .గ్రామీణ ప్రాంతాలో ప్రకృతి అందాలను అ స్వాదిస్తూ యువత తమ మొబై ల్ ఫోన్‌లలో ఫోటోల ను సెల్ఫీలను తీసుకోని ఆనందంగా గడుపుతన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజక వర్గంలోని కమ్మదానం, మామిడిపల్లి, బూర్గుల గ్రామ పంచాయితీలలో మోదుగుపూలు విరబూసి రోడ్డుకు ఇరువైపులా ఉన్న మోతుగుపూలను చూచి వచ్చిపోయే వారిని ఆకర్షిస్తున్నాయి. రహదారుల పై వేళ్లే ప్రయాణికులు, ప్రజలు కొద్దిసేపు మోతుగుపూలను చూచి అలసిన మనస్సు లో సేద తీర్చుకుంటు ముందుకు సాగుతున్నారు. మోతుగుపూ లు వేదజల్లే వాసనతో ప్రజలు, ప్రయాణికులు, తుమ్మెదలు పూలలో ఉన్న తాగుతున్నాయి. ఈ ప్రకృతి అందాలను చూచిన వారు ఎంతటివారైన దాసోహం అవాల్సిందే.



రంగుల తయారీ.. ప్రకృతిలో దోరికే వివిధ రకాల పూలను ఎండబెట్టి పొడి గా చేసి,పెస్టుగా చేసి రంగులుగా ఉపయోగిస్తున్నారు. గులాబీ రేకులను పెస్టు చేసి నీల్లలో కలిపి గులాబీ రంగుగా వాడుతున్నారు. గ్రీన్ కలర్‌కోసం గోరింటాకు, ఆ రంజ్ కోసం ప్రకృతిలో దోరికే వివిద రకాల పూ లను తీసుకోని నానాబెట్టి పెస్టుచేసి కలర్‌గా కలుపుకోని వాడితే చర్మ వ్యాధులు రాకుండా ఉంటాయని పలువురు అభిప్రాయ పడుతున్నారు. హోలికి రెండు రోజుల ముందు ప్రకృతిలో దొరికే పూల వల్ల ఎలాంటి చర్మవ్యాధులు రావాని నిపుణులు పేర్కొంటున్నారు.

**ఆకులు మాత్రం ఉండవు...**

**పుష్పాలు మాత్రం విరివిగా పూచాయి...**

**ఈ చిత్ర విచత్రమైన ప్రకృతి అందాలు ప్రజలను ఎంతో కనువిందు చేస్తున్నాయి...**

## ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన కలెక్టర్



**ఖమ్మం, మార్చి 02 (పీపుల్స్ డైరీ) :** ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి తో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. కొణిజెర్ల మండలం దిద్దుపూడి గ్రామానికి చెందిన అమర్లపూడి భాస్కర రావు సర్వే నెంబర్ 82, 83 లో తమ భూమి ఉందని, సర్వే నెంబర్ 81లో ఉన్న తమ భూమిని సబ్ స్టేషన్ కోసం కేటాయించగా హైకోర్టు కేసు పెండింగ్ ఉండటంతో ఆ స్థలం నుంచి మార్చడం జరిగిందని, ప్రస్తుతం మున్సిపాలిటీ వారు అదే స్థలంలో ఎటు వంటి సర్వేలు చేపట్టకూడదని హైకోర్టు తీర్పు ఉన్నప్పటికీ డంపింగ్ యార్డ్ కు కేటాయించారని, దీనిని సరిచేసి తమ పేరు మీద పట్టా పాస్ పుస్తకాల జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. నేలకొండపల్లి మండలం ముఠాపురం గ్రామం పెద్దతండకు చెందిన గిరిజనులు గత ప్రభుత్వం సర్వే నెంబర్ 663 నందు తమకు ఆరు ఎకరాల స్థలం కేటాయించిందని, అందులో నుంచి మా గ్రామస్తులకు బంజారా భవన్, సేవాలాల్ మందిరం కొరకు స్థలం కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, నేలకొండపల్లి తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. చింతకాని మండలం పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన లక్ష్మీ ప్రియ అనంతసాగర్ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్లు 181 లో వ్యవసాయ భూమి ఉందని, సర్వే నెంబర్ 182 లో ఉన్న మరో ఎకరం భూమి కూడా తాము వారసత్వంగా సాగు చేసుకుంటున్నా మని, తమ పట్టా పాస్ పుస్తకంలో ఆ భూమి వివరాలు కూడా నమోదు చేసి పట్టాదారు పాస్ పుస్తకం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, చింతకాని తహసిల్దార్‌కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

## పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజనను సద్వినియోగం చేసుకోవాలి

### పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన, 99 రోజుల కార్యాచరణపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, మార్చి 2 (పీపుల్స్ డైరీ) :** పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకాన్ని ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సూచించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం, జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులతో పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన, 99 రోజుల ప్రజాపాలన ప్రగతి పాలన కార్యాచరణపై అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి సమీక్షించారు. పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకంపై సంపూర్ణ వివరాలను తెలంగాణ నార్త్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎస్ఈ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ... పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తిని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ఇంటి పై కప్పుపై సౌర ప్యానెల్స్ ఏర్పాటు చేసుకుంటే ఇంటి యజమానులకు సబ్సిడీ ఇస్తున్నదని అన్నారు. సోలార్ ప్యానెల్ ఏర్పాటు చేయడం వల్ల విద్యుత్ ఖర్చు తగ్గడంతో ప్రయోజనం కలుగుతుందని, అవసరమైన వారు షషష.జూఎంబతీఝస్త్రష్ఠుతీ.స్త్రశీఙ.అఅ వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణ, గ్రీన్ ఎనర్జీ వినియోగాన్ని ప్రోత్సహించడంలో ఈ పథకం ముఖ్య పాత్ర పోషిస్తుందని, ఇంటిపై 1 కిలో వాట్ సోలార్ ప్యానెల్ ఏర్పాటుకు 30 వేల రూపాయలు, 2 కిలో వాట్ ఏర్పాటుకు 60 వేల రూపాయలు, 3 కిలో వాట్ ఏర్పాటుకు 78 వేల రూపాయలు సబ్సిడీ వస్తుందని, మిగిలిన నిధులు బ్యాంకు లోన్ ద్వారా సమకూర్చుకోవచ్చని అన్నారు. ఆసక్తి గల వారు ముందస్తుగానే తమ ఇండ్ల రూఫ్ టాప్ పై సోలార్ ప్యానల్ ఏర్పాటుకు ముందుకు రావాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం 99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యాచరణ అత్యంత కట్టుదిట్టంగా చేపడుతుందని, మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రభుత్వ నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలులో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉంటూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.



### 99 రోజుల ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక

కార్యాచరణలో మున్సిపల్, పంచాయతీ శాఖలతో పాటు అన్ని శాఖలు ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించి అప్ డేట్ వివరాలు ఎప్పటికప్పుడు గూగుల్ షీట్ లో నమోదు చేయాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన కు సంబంధించి పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఎస్డీసి ఎం.రాజేశ్వరి, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసా చారి, రెడ్కో జిల్లా మేనేజర్ అజయ్ కుమార్, జిల్లా అధికారులు, తదితరులున్నారు.

## ది గ్లోబల్ మైండ్స్ హైస్కూల్లో హోలి సంబురాలు





**భూపాలపల్లి, మార్చి 02 (పీపుల్స్ డైరీ) :** భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధి కార్ల్ మార్క్స్ కాలనీలోని ది గ్లోబల్ మైండ్స్ హై స్కూల్ లో సోమవారం ముందస్తు హోలీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వివిధ రకాల రంగులు పూలతో విద్యార్థిని, విద్యార్థులు సాంప్రదాయ బద్ధంగా ఒకరికొకరు ఆపాదించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ వట్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ... హోళి పండుగను భారతదేశ ప్రజలు ప్రతి ఏటా పాల్గుణ మాసంలో పౌర్ణమి రోజు జరుపుకుంటారని హోళి అనగా అగ్ని లేదా అగ్నితో పునీతమైనదని, ఈరోజు రంగులు, పూలు చల్లుకోవడం ద్వారా ప్రేమ, సౌభాగ్యాలు వెల్లివిరిస్తాయని, చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా హోళి కి ముందు రోజు కాముని దహనం పేరుతో చలిమంటలు వేయడం ఆనవాయితీ అని, సుఖం, దుఃఖం, సంతోషం, విచారం వీటన్నింటి మేలు కలయికే మన ఈ రంగుల జీవితం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు రామకృష్ణ, బాలు నాయక్, శంకర్, ప్రిన్సిపల్ టి రాజేందర్ రెడ్డి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎంజీఎంలో ముందస్తు హోళి వేడుకలు

**గణపురం, మార్చి 2 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని చెల్పూర్ గ్రామంలోని ఎంజీఎం హైస్కూల్ హైస్కూల్లో సోమవారం ముందస్తు హోలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వివిధ రకాల రంగులు పూలతో విద్యార్థిని, విద్యార్థులు సాంప్రదాయ బద్ధంగా ఒకరికొకరు ఆపాదించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ... హోళి పండుగను భారతదేశ ప్రజలు ప్రతి ఏటా పాల్గుణ మాసంలో పౌర్ణమి రోజు జరుపుకుంటారని హోళి అనగా అగ్ని లేదా అగ్నితో పునీతమైనదని, ఈరోజు రంగులు, పూలు చల్లుకోవడం ద్వారా ప్రేమ, సౌభాగ్యాలు వెల్లివిరిస్తాయని, చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా హోళి కి ముందు రోజు కాముని దహనం పేరుతో చలిమంటలు వేయడం ఆనవాయితీ అని, సుఖం, దుఃఖం, సంతోషం, విచారం వీటన్నింటి మేలు కలయికే మన ఈ రంగుల జీవితం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపల్ మధుకర్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### ప్రాథమిక పాఠశాలలో ముందస్తు హోలీ సంబరాలు

**గణపురం, మార్చి 02 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం ముందస్తు హోలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో





పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూలం కుమారస్వామి గౌడ్, ఉపాధ్యాయులు కే జలంధర్, ఎం శ్రీధర్, డి చంద్రమౌళి, డి స్వర్ణలత, విద్యార్థిని విద్యార్థులకు రంగులు చల్లుకొని సంబరాలు జరుపుకున్నారు.

# స్మార్ట్ కిడ్జ్‌లో ఆనందోత్సవాలతో హోలీ సంబురాలు

### రంగులు పూసుకుంటూ హోలీ వేడుకలలో విద్యార్థుల ఎంజాయ్

**ఖమ్మం, మార్చి 2 (పీపుల్స్ డైరీ) :** స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో సోమవారం ముందస్తు హోలీ సంబరాలు ఆనందోత్సవాలతో జరిగాయి. పాఠశాలలోని వివిధ తరగతుల విద్యార్థులు ఒకరికొకరు సాంప్రదాయ రంగులు పూసుకొని రంగుల పండుగ లో ఎంజాయ్ చేశారు. తరతరాలుగా వస్తున్న హోలీ రంగుల వేడుకలలో చిన్నారులు పాఠశాలలో ఈ సంవత్సరం కూడా సంప్రదాయాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ... ప్రాచీన కాలం నుంచి మన భారతీయుల సంస్కృతి సాంప్రదాయాలలో రంగుల కేలి హోలీ పర్వదినానికి ప్రత్యేక స్థానం ఉందని తెలియజేశారు. అలనాడు బృందావనంలో శ్రీకృష్ణుడు గోపికలతో కలిసి రంగుల సంబరాలు నిర్వహించిన సాంప్రదాయాన్ని ప్రతి ఏటా సాంప్రదాయంగా జరుపుకుంటున్నారు అని తెలిపారు. ఈ హోలీ సంబరాలలో రసాయనిక రంగులను వాడడం ఆరోగ్యానికి హానికరమని, అందుకే సాంప్రదాయ, సహజ రంగులను హోలీ వేడుకలలో ఉపయోగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.





# ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్షలకు హాజరు కావాలి

## పదవ తరగతి విద్యార్థులకు భక్త రాందాస్ కళాక్షేత్రంలో నిర్వహించిన మోటివేషన్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్





**ఖమ్మం, మార్చి 02 (పీపుల్స్ డైరీ) :** ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా 10వ తరగతి పరీక్షలకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. పదవ తరగతి చదివే ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన మోటివేషన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొని కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ... జీవితంలో పదవ తరగతికి చాలా ప్రాముఖ్యత ఉందని, విద్యార్థులు ఎటువంటి ఒత్తిడి లేకుండా పరీక్షలకు హాజరు కావాలని, మనం భయపడితే చదివింది కూడా మర్చిపోతామని, పరీక్షలకు మరో 2 వారాల గడువు ఉందని, ఉన్న సమయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. భయపడితే మనకు ఉన్న సమయాన్ని సరిగ్గా వాడుకోలేమన్నారు. మనం నమ్మకంగా ఉంటూ పరీక్షలకు హాజరైతే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. నెల రోజుల పాటు పదవ తరగతి పరీక్షలు ఉంటాయని, విద్యార్థులు ఫోకస్ తో ప్రిపేర్ ఐతే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు వీలైనంత వరకు గత సంవత్సరాలలో వచ్చిన ప్రశ్న పత్రాలకు సొంతంగా పరీక్ష రాసి పరీక్షించుకోవాలని అన్నారు. విద్యార్థులు ఎన్ని ప్రాక్టీస్ టెస్ట్ లు రాస్తే అంత మెరుగ్గా ఫైనల్ ఎగ్జామ్ లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధిస్తారని అన్నారు. ఒలంపిక్ క్రీడాకారులు ఎలాగైతే ప్రతి రోజూ ప్రాక్టీస్ చేస్తారో, అదే విధంగా మనం పాఠ్యాంశాల పునశ్చరణతో పాటు ప్రాక్టీస్ పరీక్షలు అధికంగా రాయాలన్నారు. విద్యార్థులు తాము ఏ సబ్జెక్టు లో వీక్ ఉన్నామో తెలుసుకొని అధిగమించేందుకు కొంత అధిక సమయం కేటాయించాలని కలెక్టర్ తెలిపారు. పరీక్షల సమయంలో విద్యార్థులు నిద్రలేకుండా ఎట్టి పరిస్థితుల్లో ఉండవద్దని, ప్రతి రోజు కనీసం 6 నుంచి 7 గంటల పాటు మంచి నిద్ర ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో బయట ఆహారం తీసుకోవద్దని, బయట ఎక్కువ తిరగవద్దని, మంచినీరు తగినంత త్రాగాలని కలెక్టర్ సూచించారు. అనంతరం మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదివే విద్యార్థిని, విద్యార్థులకు ఎగ్జామ్ కిట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారిణి చైతన్య జైని, మోటివేషన్ స్పీకర్ గంపా నాగేశ్వర రావు, అధికారులు, తదితరులున్నారు.



## రోగాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### వైద్యాధికారి డా.,పి రవితేజ

**కరకగూడెం, మార్చి 2,(పీపుల్స్ డైరీ) :** సమాజంలో సంబంధంలేని రోగాలు వస్తున్న సందర్భంగా ప్రజలు రోగుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కరకగూడెం వైద్య అధికారి పి రవితేజ అన్నారు. సోమవారం సమత్ మోతె పంచాయితి గొల్లగూడెం పాఠశాల నందు టీబీ,ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పి. రవితేజ మాట్లాడుతూ... రోగాల పట్ల ఎవరు కూడా అశ్రద్ధ చేయొద్దని అన్నారు. ప్రస్తుతం రోజుల్లో అంతుపట్టని రోగాలు కూడా వస్తున్నాయని ఎవరు కూడా నిర్లక్ష్యం చేయకుండా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ముఖ్యంగా టీబీ రోగులు నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దని మంచి వైద్యం చేయించుకోని, ఆరోగ్యంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎల్లబోయిన ముత్తమ్మ,హెల్త్ సూపర్వైజర్ పోలెపోయిన కృష్ణయ్య, టెక్నికల్ అసిస్టెంట్ సాయి కృష్ణ,టీబీ సూపర్వైజర్లు ప్రేమ్ కుమార్, సాయి కుమార్,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



## డీసీఎంఎస్ సెంటరు నిర్వాహకుడిపై చర్యలు తీసుకోవాలి : సోమనపల్లి రైతుల డిమాండ్

**చెన్నూరు, మార్చి 2 (పీపుల్స్ డైరీ) :** నిబంధనలకు విరుద్ధంగా యూరియా బస్తాలను పక్కదారి పట్టించి సొమ్ము చేసుకున్న డీసీఎంఎస్ సెంటరు నిర్వాహకుడిపై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం రోజున సోమనపల్లి గ్రామ రైతులు సోమనపల్లి రైతు వేదిక వద్ద ఆందోళన నిర్వహించారు. సెంటరులో 87బస్తాల నిల్వ ఉండగా యాప్ ద్వారా తాము యూరియా బుక్ చేసుకుని గ్రామంలోని డీసీఎంఎస్ సెంటరు వద్దకు యూరియా నిమిత్తం వెళ్లగా యూరియా అందుబాటులో లేదని నిర్వాహకుడు కల్లిబొల్లి కబుర్లు చెప్తున్నాడని, ఇదే విషయమై సంబంధిత అధికారులకు ఆదివారం పిర్యాదు చేయగా, విచారణ జరిపి సెంటరు నిర్వా హకుడిపై చర్యలు తీసుకొని రైతులకు యూరియా అందజేస్తామని నమ్మబలికి తనిఖీ చేయకుండా దాటవేసే ప్రయత్నం చేస్తున్నారని, ఈ వ్యవహారం చూస్తుంటే సెంటరు నిర్వాహకుడితో అధికా రులు చేతులు కలిపి తమను మోసం చేస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నట్లు రైతులు పేర్కొన్నారు. యూరియాను దొడ్డిదారిన అమ్మి రైతులను మోసం చేసిన సెంటరు నిర్వాహకుడిపై చర్యలు తీసుకొని తమకు యూరియా అందించేలా చూడక పోతే తాము ఉపేక్షించబోమని, తీవ్ర ఆందోళనలు చేపడతామని రైతులు అధికారులను హెచ్చరించారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే పాయం

## ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్ నీళ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం - రూ 65 లక్షలతో ఓవర్ హెడ్ నీళ్ల ట్యాంక్ నిర్మాణానికి శంఖుస్థాపన

### వర్తక సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు ఘన సన్మానం

**పినపాక, మార్చి 2 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్డు లో దశబ్దాల మంచి నీటి సమస్య కు ఎమ్మెల్యే పాయం కృషి తో శాశ్వత పరిష్కారం లభించింది. తాగునీటి సమస్య ను పరిష్కరించాలని ఇటీవల ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ను ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్డు వర్తక సంఘం సభ్యులు కలిసి విన్నవించారు. సమస్య ను విన్న ఎమ్మెల్యే వెంటనే స్పందించి ఆర్. డబ్ల్యూ. ఎస్ అధికారులతో మాట్లాడిఅంచనాలు తయారు చేయాలని ఆదేశించారు. డి ఎం ఎఫ్ టీ నిధులతో రూ 65 లక్షల అంచనా వ్యయంతో 93 వేలు లీటర్లు నిల్వ సామర్థ్యం తో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఈ సందర్భంగా వాటర్ ట్యాంక్ నిర్మాణానికి సోమవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా భూమిపూజ తో శంఖు స్థాపన చేశారు. ఈ సందర్భంగా తమ సమస్యలకు శాశ్వతంగా పరిష్కారించినందుకు క్రాస్ రోడ్ వర్తక సంఘం, ఏడూళ్ల బయ్యారం గ్రామ పంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు కృతజ్ఞతలు తెలుపుతూ ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమం లో తహసీల్దార్ గోపాలకృష్ణ, ఎంపీడీఓ కే వెంకటేశ్వరరావు, ఆర్.డబ్ల్యూ. ఎస్ డి ఈ బ్రహ్మ దేవ్,మండల సర్పంచులు, ఉప సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు జి రామనాథం, సీనియర్ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, కొర్సా ఆనంద్, జి శ్రీనివాస్ రెడ్డి, పేరం వెంకటేశ్వర్లు, దాట్ల రాజేష్, పోలిశెట్టి హరీష్, వి లక్ష్మిరెడ్డి, అచ్చా నవీన్, నిట్ట వెంకటేశ్వర్లు, సతీష్ చారి, తదితరులు పాల్గొన్నారు.





## నిరుపేదల సేవే ట్రస్ట్ లక్ష్యం

### బండారి లక్ష్మణ్, బండారి రాజేశ్వరి మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు



**చెన్నూరు, మార్చి 2(పీపుల్స్ డైరీ) :** నిరుపేదలకు సేవ చేయడమే లక్ష్యంగా తన తల్లి బండారి రాజేశ్వరి జ్ఞాపకార్థం ట్రస్ట్ స్థాపించినట్లు బండారి లక్ష్మణ్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా చెన్నూ రు, కోటపల్లి, వేమనపల్లి మండలాలకు చెందిన 30మంది నిరుపేదలకు శ్రీ కిరణ్ ఆసుపత్రి ఆధ్వర్యంలో కంటి ప్రత్యేక వైద్య నిపుణుడు డాక్టర్ పాశం మహేష్ చే ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహించి, మందులు అందజేసినట్లు ఆయన తెలిపారు. గతంలోనూ బండారి రాజేశ్వరి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపులతో పాటు పలువురికి ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహించామని, రానున్న రోజుల్లోనూ ట్రస్ట్ ద్వారా నిరుపేదలకు మరిన్ని సేవలు అందుబాటులోకి తీసుకువస్తామని లక్ష్మణ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ కిరణ్ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బోధన విధానం వినూత్నంగా ఉండాలి

## లింగాలపల్లి ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా పరిశీలించిన ఎమ్మెల్యే జారె





**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 2 (పీపుల్స్ డైరీ) :** దమ్మపేట మండలం లింగాలపల్లి ప్రభుత్వ పాఠశాలను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆకస్మికంగా సందర్శించారు ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా పాఠశాలలో నేరుగా తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు, ఏ తరగతి చదువుతున్నారు, భవిష్యత్తులో ఏమవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారో తెలుసుకున్నారు. కొంతమందిని పాఠాలు చదివిస్తూ మరికొంతమందిని ప్రశ్నలు అడిగి వారి శక్తిని పరిశీలించారు, పిల్లలు ధైర్యంగా సమాధానాలు చెప్పడం పట్ల ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. ఈ పాఠశాలలో ఎమ్మెల్యే సతీమణి వరలక్ష్మి ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్న సందర్భంలో కూడా ప్రత్యేకత ఏమాత్రం చూపకుండా సాధారణంగానే పాఠశాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ... బోధన విధానం విద్యార్థుల హాజరు శాతం పాఠశాలలో వసతులు తదితర విషయాలు అడిగి తెలుసుకున్నారు.

## దీర్ఘకాల సేవల అనంతరం ఘన వీడ్కోలు

**ఖమ్మం, మార్చి 2 (పీపుల్స్ డైరీ) :** దీర్ఘకాలం ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించి, పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి ఘనంగా వీడ్కోలు పలికారు. కలెక్టరేట్ లో 2026 ఫిబ్రవరిలో పదవి విరమణ పొందిన నలుగురు ఉద్యోగుల పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి లతో కలిసి హాజరై ఉద్యోగుల సేవలను కొనియాడారు. పశు సంవర్ధక శాఖ లో వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ గా పని చేసిన వి.మల్లేశ్వరి, పంచాయతీరాజ్ శాఖకు చెందిన టైపిస్టు షేక్ జానీ మియా, సోషల్ వెల్ఫేర్ శాఖలో వంట మనిషిగా పనిచేసిన పి. అంజమ్మ, వైద్య, ఆరోగ్య శాఖలో కార్యాలయ సబార్డినేట్ గా పనిచేసిన గిరిజ ల పదవి విరమణ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ... 30 నుంచి 35 సంవత్సరాల పాటు ప్రజా సేవలో నిర్విరామంగా సేవలు అందించి నేడు పదవి విరమణ పొందుతున్న అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పదవీ విరమణ తర్వాత వారు జీవితం ప్రశాంతంగా, ఆరోగ్యవంతంగా జీవించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అనంతరం పదవి విరమణ పొందిన సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్డీసి ఎం.రాజేశ్వరి, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, పదవి విరమణ పొందిన ఉద్యోగుల కుటుంబ సభ్యులు, తదితరులున్నారు.



# మండల స్థాయిలో విజయవంతంగా బాలామేళ

**కరకగూడెం, మార్చి 02 (పీపుల్స్ డైరీ) :** విద్యార్థుల ప్రాథమిక అభ్యాస నైపుణ్యాల అభివృద్ధి మరియు వారి సృజనాత్మక ప్రతిభను వెలికితీయటమే లక్ష్యంగా కరకగూడెం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి బాలా మేళా కార్యక్రమం ఘనంగా జరిగింది. మండలంలోని వివిధ ప్రాథమిక పాఠశాలల నుండి పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో జరిపించారు. విద్యార్థుల కోసం ప్రాథమిక అంశాలపై రాత పరీక్షలు, కథలు చెప్పడం, చదవడం, గణిత నైపుణ్యాల ప్రదర్శన, సృజనాత్మక కార్యక్రమాలు నిర్వహించబడినవి.ఈ సందర్భంగా ముఖ్య అతిథి అయిన మండల విద్యాశాఖ అధికారి జి మంజుల మాట్లాడుతూ, బాల మేళా వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో నేర్చుకునే ఆసక్తిని పెంపొందించడంతో పాటు వారి ఆత్మవిశ్వాసాన్ని పెంచే ఉత్తమ వేదికలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. భట్టుపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు టి మోహన్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు చూపిన ప్రతిభ మరియు ఉత్సాహం అందరినీ ఆకట్టుకున్నదని, జిల్లా స్థాయిలో విజయం సాధించాలని అభినందించారు. అనంతారం కాంప్లెక్స్ ఇంచార్జ్ వసంత్ మాట్లాడుతూ,



ఉపాధ్యాయులు మరియు ప్రధానోపాధ్యాయుల సమన్వయం తో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడిందని తెలిపారు. విద్యార్థుల అభ్యాస ఫలితాలను మెరుగుపరచడంలో ఇటువంటి విద్యా కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు మరియు ప్రశంసాపత్రాలు అందజేయబడినవి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యాభిమానులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.ఈ బాలా మేళా కార్యక్రమం మండల స్థాయిలో విద్యా ఉత్సవంగా నిలిచి, విద్యార్థుల్లో నేర్చుకునే ఆనందాన్ని మరింత పెంపొందించినట్లు న్యాయ నిర్ణీతలకు వ్యవహరించిన హైస్కూల్ ఉపాధ్యాయులు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్స్ జె వెంకటేశ్వర్లు, కే సూర్యనారాయణ, భావ్ సింగ్, రమేష్, తిరుమల రావు, కీర్తి వర్ధన్, రఘు ఉపాధ్యాయులు శ్వేత, సుమతి, లీల ప్రవీణ, విజయనందిని, రమాదేవి, స్వాతి. ఆట యూనియన్ నాయకులు కుమారస్వామి, వినోద్, గిరి, శ్రీనివాస్, అశోక్ సిఆర్పిలు సాంబశివరావు, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **KONDAPARTHI KIRAN,** PRINTED AT SATYANARAYANA PRINTERS, H.NO.4-6-144, TILAK ROAD, KARIMNAGAR-505001, KARIMNAGAR DISTRICT, TELANGANA, STATE. PUBLISHED AT H.NO. 10-3-488, OPP: RTC WORK SHOP, KARIMNAGAR-505001, KARIMNAGAR DISTRICT, TELANGANA STATE,
**EDITOR : KONDAPARTHI KIRAN.RNI NO: TEL/TEL/2009/28544, CELL:9493019044,** e-mail : peoplesdairydaily@gmail.com